
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:5 హైదరాబాద్, గురువారం, 12 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## కాళేశ్వరం డాక్యుమెంట్లన్నీ బయటపెడతా: సీఎం రేవంత్‌రెడ్డి

దిల్లీ: తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్) కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు.



ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు.

## పరిశ్రమల ఏర్పాటును భారాస అడ్డుకుంటోంది: మంత్రి శ్రీధర్‌బాబు


హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. "ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం



పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటుకు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదు.నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్: శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిగిలిన 9కి.మీ సొరంగం పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇవాళ రక్షణ మంత్రిత్వశాఖతో జరిగిన భేటీలో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయడానికి సహకారం కావాలని



కోరగా.. అంగీకరించినట్టు చెప్పారు. శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి.. తదుపరి పనులు మొదలు పెట్టాలని చూస్తున్నామన్నారు.


ఆర్మీలో ఉన్న కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థమాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యూటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. పరీక్షిత్ మెహరాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ని గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని తెలిపారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రంలో చేపట్టిన అన్ని సొరంగాల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని వివరించారు. వీటి ద్వారా 44 కి.మీ మొత్తం సొరంగం భూమిపై నుంచే.. భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితి తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపకరిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితి అంచనా వేయొచ్చన్నారు. హెలికాప్టర్‌కు లైడార్ కూడా ఏర్పాటు చేసి సర్వే చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. వైమానిక దళ హెలికాప్టర్లు, పవన్ హన్స్ హెలికాప్టర్ల సాయం కూడా అడిగామన్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రొఫెసర్ తివారీ, ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ సహకారం కూడా తీసుకుంటామన్నారు. జులై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

"44 కి.మీ ఎస్ఎల్‌బీసీ సొరంగం మధ్యలో గాలికూడా చొరబాటుకు అవకాశం లేకుండా నిర్మాణం చేపట్టారు. ఇరుక్కుపోయిన టీబీఎం తీయడానికి సాధ్యం కాదు కాబట్టి .. పక్క నుంచి సొరంగం తవ్వకం చేపడతాం. సీతారామ, దేవాదుల ఇంకా పెండింగ్‌లో ఉన్న అన్ని టన్నెల్ ప్రాజెక్టులకు కొత్త టెక్నాలజీ ఉపయోగించి పూర్తి చేస్తాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## భారీగా పెరుగుతున్న కరోనా కేసులు

హైదరాబాద్, జూన్ 11

దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. భారతదేశంలో గత కొన్ని రోజులుగా కోవిడ్-19 కేసులు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి.. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కేసులు నమోదయ్యాయి.. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య సంఖ్య 7,121 కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. దీంతో పాటు కరోనావైరస్ తో ఆరుగురు మరణించారు. అధికారిక డేటా ప్రకారం.. మహారాష్ట్రలో ఒకటి, కేరళలో 3, కర్ణాటకలో 2 మరణాలు సంభవించాయి. జనవరి నుంచి 74 మంది మరణించారు.



కేరళలో తాజాగా 170 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి.. దీనితో రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2,223 కు చేరుకుంది.. గుజరాత్‌లో 114 కేసులు నమోదు కాగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 1,223 కి పెరిగింది. కర్ణాటకలో 100 కొత్త కేసులు నమోదై.. యాక్టివ్ కేసుల సంఖ్య 459కి పెరిగింది. గత 24 గంటల్లో ఢిల్లీలో 66 కేసులు నమోదయ్యాయని, నగరంలో మొత్తం కేసుల సంఖ్య 757 కు చేరుకుందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏపీలో 72 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి.. ఎలాంటి కేసులు నమోదు కాలేదు.. తెలంగాణలో ఒక కేసు నమోదు కాగా.. 11 యాక్టివ్ కేసులు ఉన్నాయి..కేరళలో కోవిడ్-19 కారణంగా 87 ఏళ్ల మహిళ, ఇద్దరు పురుషులు (69, 78) మరణించారు.. వీరందరూ ఇతర వ్యాధులతో పోరాడుతున్నారు. కర్ణాటకలో అధిక రక్తపోటు, టైప్ 2 డయాబెటిస్ ఉన్న 51 ఏళ్ల మహిళ, అధిక రక్తపోటు ఉన్న 79 ఏళ్ల వ్యక్తి ఇన్ఫెక్షన్ల కారణంగా మరణించారు. మహారాష్ట్రలో, కోవిడ్ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి, బాధ, టాచీకార్డియా ? సైనోసిస్‌తో బాధపడుతున్న 43 ఏళ్ల వ్యక్తి మరణించాడని అధికారులు తెలిపారు. జార్ఖండ్‌లో మంగళవారం (జూన్ 10) తొలి కోవిడ్ మరణం నమోదైంది. రాష్ట్ర రాజధాని రాంచీలో 44 ఏళ్ల వ్యక్తి ఈ వైరస్ బారిన పడి మరణించాడని అధికారులు తెలిపారు. ఆయన రాజధాని నగరంలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చికిత్స పొందుతున్నారు.కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్రం ఆసుపత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌లను ప్రారంభించింది.. తగినంత ఆక్సిజన్ సరఫరా, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందులు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. చాలా కేసులు తేలికపాటివి, ఇంటి సంరక్షణలో ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

==============

## కాళేశ్వరం విచారణకు హాజరైన కేసీఆర్

### 50 నిమిషాల పాటు వన్ టూ వన్ ప్రశ్నలు

హైదరాబాద్, జూన్ 11

కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కేసీఆర్‌ను వన్ టు వన్ విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 50 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో మాజీ సీఎం కేసీఆర్ విచారణ పూర్తి అయింది. దాదాపు 50 నిమిషాల పాటు ఈ ఆయన్ని కమిషన్ విచారించింది. అనుమానం ఉన్న వివిధ అంశాలపై ప్రశ్నించింది. ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లో జరిగే పీసీ ఘోష్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఆయన్ని కమిటీ హాల్‌లోకి తీసుకెళ్తే తనకు వేరుగా విచారించాలని రిక్వెస్ట్ చేశారు కేసీఆర్. ఆయన అభ్యర్థనను ఘోష్ అంగీకరించారు. మిగతా నాయకులను బయటకు పంపేశారు. కేసీఆర్‌ను ఓ రూమ్‌లో ఉంచి ప్రశ్నలు అడిగినట్టు సమాచారం అందుతోంది. జలుబు ఉందని అందుకే తాను గట్టిగా మాట్లాడలేనని కేసీఆర్ చెప్పారని సమాచారం. ఎక్కువ మంది ఉన్న హాల్‌లో విచారిస్తే తన మాట సరిగా వినిపించకపోవచ్చని కూడా వివరించారు. ఆయన అభ్యర్థనను మన్నించిన పీసీఘోష్ కమిషన్ ఒంటరిగా ప్రత్యేక రూమ్‌లో విచారించేందుకు ఓకే చెప్పింది. విచారణ సందర్భంగా తన వెంట తెచ్చుకున్న కీలకమైన డాక్యుమెంట్స్‌ను కూడా కేసీఆర్ అధికారులకు వివరించారని తెలుస్తోంది. విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి.. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాదాద్ లోని బీఆర్కే భవన్ నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు కేసీఆర్ పయనమయ్యారు.కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్ ను ప్రశ్నించారు.కాగా.. బీఆర్‌కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాబ్జీపై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు ఎన్టీఆర్.. మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత? ఃఖీఐ భవన్‌లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో సీఎంగా కేసీఆర్ నిలిచారు.మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా? ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్? కేసీఆర్‌తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు.ఇక, కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ఃఖీూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖఖీ.. కాళేశ్వరం తెలంగాణలో కాకుండా.. ఇంకెక్కడ కట్టినా కేసీఆర్‌కు అత్యున్నత పురస్కారం దక్కేదన్నారు కేటీఆర్. చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు



ఉన్నచోట కాకుండా, ఇంకెక్కడైనా కడితే.. గొప్ప గౌరవం దక్కేదన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చేందుకు ప్రయత్నించిన కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయకుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ విచారణలో నిజాలన్నీ నిగ్గుతేలుతాయన్న కేటీఆర్.. ఈ పార్టీలకు ప్రజలకు తగిన బుద్ధి చెబుతాయని స్పష్టం చేశారు.మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమిషన్ 115వ వ్యక్తిగా కేసీఆర్‌ను ప్రశ్నించింది. ప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ .. కేసీఆర్‌ను కూడా విచారించడంతో? జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్టు తెలుస్తోంది. జులై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో.. ఇక కమిషన్ కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.కరెక్టుగా 11గంటలకు బీఆర్‌కే భవన్‌కు చేరుకున్నారు కేసీఆర్.. పదిగంటల తర్వాత ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం నుంచి బయల్దేరిని కేసీఆర్? భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్ బయలు దేరగా, ఆయనకు మద్దతుగా గులాబీ దండు వెంట నడిచింది. 12గంటలకు విచారణ ప్రారంభం కాగా? సరిగ్గా ఒక గంటల తర్వాత? బీఆర్కే భవన్ వెలుపలకు వచ్చారు.ఇక, కేసీఆర్ విచారణ సందర్భంగా? ఆసక్తికర పరిణామం జరిగింది. ఇటీవల తండ్రికి లేఖరాసి వివాదం రేపిన ఎమ్మెల్సీ కవిత? తొలిసారిగా కేసీఆర్‌ను కలిశారు. భర్తతో కలిసి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌ను కలిశారు. ఇప్పటికే కేసీఆర్‌కి నోటీసులు నిరసిస్తూ ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచేసిన కవిత..ఇవాళ ఫామ్‌హౌస్‌కి వెళ్లి కేసీఆర్‌ను కలవడం ఆసక్తి రేపుతోంది.

**పల్లా రాజేశ్వర రెడ్డికి పరామర్శ**

విచారణ అనంతరం కేసీఆర్ నేరుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఉదయం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బాత్రూమ్‌లో రాజేశ్వర్‌రెడ్డి జారిపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాలు విరిగినట్టు తెలుస్తోంది. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన్ని కవిత పరామర్శించి వచ్చారు. విచారణ అనంతరం కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు.

## గాలి జనార్ధనరెడ్డికి ఊరట

హైదరాబాద్, జూన్ 11

గాలి జనార్ధన్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు విధించిన శిక్షను తెలంగాణ హైకోర్టు నిలుపుదల చేసింది. అంతేకాకుండా గాలి జనార్ధన్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు రూ.10 లక్షల షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. దీంతోపాటు భారతదేశం విడిచి ఎక్కడికీ వెళ్లిపోవడానికి వీలు లేదని.. పాస్ పోర్ట్ సరెండర్ చేయాలని గాలి జనార్ధన్‌రెడ్డికి హైకోర్టు ఆదేశించింది. కాగా.. సీబీఐ కేసు కూడా కొట్టి వేయాలంటూ గాలి జనార్థన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ పూర్తి అయ్యేంత వరకు సీబీఐ కోర్టు తీర్పుపై సస్పెన్షన్ విధించకపోతే తన నియోజకవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని గాలి జనార్థన్‌రెడ్డి తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. సీబీఐ కోర్టు తీర్పు రాగనే జనార్థన్‌రెడ్డిపై ఎమ్మెల్యేగా అనర్హత పడింది. బళ్లారి నుంచి ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని కూడా ఆయన హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఈ పిటిషన్‌ను బుధవారం విచారించిన హైకోర్టు.. గాలి జనార్ధన్ రెడ్డి బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది.దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు 15 ఏళ్ల సుధీర్ఘ విచారణ అనంతరం మార్చి 6 తుది తీర్పు ఇచ్చింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో అప్పటి ఏపీ



ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది. ఆతర్వాత సుధీర్ఘ విచారణ జరగగా.. సీబీఐ కోర్టు ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. గాలి జనార్దన్‌రెడ్డితోపాటు బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్‌గా ఉన్న వీడీ రాజగోపాల్‌ను కూడా దోషులుగా ప్రకటిస్తూ.. శిక్షలు ఖరారు చేసింది. వీరికి 7 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంలను నిర్దోషిలుగా ప్రకటించింది. దీంతో గాలి జనార్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన అధికారులు చర్లపల్లి జైలుకు తరలించారు. తాజాగా.. హైకోర్టు శిక్షను నిలుపుదల చేసి.. బెయిల్ మంజూరు చేయడంతో.. గాలి జనార్ధన్ రెడ్డి జైలు నుంచి విడుదల కానున్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# మణిపూర్ లోమళ్లీ మంటలు

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మళ్లీ మండుతోంది. మెయితీ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ వర్గం కీలక నేత కానన్ సింగ్‌తో పాటుగా మరి కొందరిని శనివారంనాడు అరెస్టు చేయడంతో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. కానన్ సింగ్‌కు మెయితీలలో గట్టి పట్టు ఉంది. అయితే మణిపూర్ హింసాకాండలో పాత్ర ఉందన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. కానన్ సింగ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ఆందోళనకారులు ఆదివారం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు చేశారు. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ కొందరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను రద్దు చేశారు. కొన్ని చోట్ల కర్ఫ్యూను సైతం విధించారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింసాకాండపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో రెండు రోజులుగా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. కేంద్రం పిలుపు మేరకు మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అమిత్‌షాతో చర్చలు జరపడం కోసం సోమవారం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అయితే మణిపూర్ అల్లర్లు ఇప్పటికిప్పుడు మొదలైనవి కావు. గత రెండేళ్లుగా అక్కడ కుకీ గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన మెజారిటీ మెయితీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లలో 260 మందికిపైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే తలదాచుకుని ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సొంతపార్టీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితులు కొలిక్కి రాలేదు.కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. గత ఫిబ్రవరిలో రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చాక రాష్ట్రం కాస్త శాంతించినట్లు కనిపించినా ఇప్పుడు మళ్లీ హింసాకాండ మొదలైంది. మైదాన ప్రాంతాలకు చెందిన మెజారిటీ మెయితీ తెగ తమకు కూడా గిరిజన హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నారు. దీన్ని కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మెయితీలకు గిరిజన హోదా కల్పించినట్లయితే తమ ప్రాంతాలపై వారి ఆధిపత్యం మొదలవుతుందని, తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనేది వారి భయం. అయితే మెయితీలకు గిరిజన హోదా కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2023 మేలో మణిపూర్ హైకోర్టు తీర్పునివ్వడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.ఒక్కసారిగా రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. మెయితీ తెగకు చెందిన గ్రామాలపై కుకీలు దాడి చేయడం, కుకీలకు చెందిన మహిళలను మెయితీ వర్గం ప్రజలు చెరబట్టడం, పలువురు హత్యకు గురికావడంతో మణిపూర్ అంతటా ఉద్రిక్తత నెలకొంది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ పార్టీకే చెందిన బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పరోక్షంగా ఆయనకు మద్దతుగా నిలిచింది. విపక్షాలన్నీ బీరెన్ సర్కార్‌ను తప్పించాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించి అక్కడి ప్రజలకు భరోసా కల్పించలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన నేతలు మణిపూర్‌లో పర్యటించడానికి యత్నిస్తే అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నించారు. అయితే రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇటీవల మణిపూర్‌కు చెందిన పలువురు బిజెపి ఎంఎల్ఎలు ఢిల్లీలో అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడమే దీనికి నిదర్శనం. మణిపూర్ ఉద్రిక్తతలను కేంద్రం ఇప్పటికీ శాంతిభద్రతల సమస్యగానే చూస్తుండడం విచారకరం. రాష్ట్రంలో రెండు బలమైన తెగల మధ్య కొనసాగుతున్న హింసాకాండకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పని చేసిన భల్లాకు రాష్ట్రంలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉంది.కూడా రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను పూర్తిగా ఆయనకు అప్పజెప్పింది. అయితే గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినప్పటికీ భల్లా ఇరువర్గాలతో శాంతి చర్చలకు ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు గత రెండేళ్ల కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని మణిపూర్‌లో ఒక్కసారి కూడా పర్యటించకపోవడంపై రాజకీయ పార్టీలేకాక మేధా వివర్గాలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశానికి ప్రధానిగా అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాల్సిన మోడీ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనేది ఎవరికీ అంతుబట్టని విషయంగా మారింది. చిన్న రాష్ట్రమైనా సరిహద్దు రాష్ట్రంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సుదీర్ఘ కాలం శాంతిభద్రతల సమస్య కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజలు సైతం అభద్రతా భావంతోనే రోజులు వెళ్లదీస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలన్నీ కూడా చాలా సున్నితమైనవని అందరికీ తెలిసిందే. ఈ దృష్ట్యానైనా మణిపూర్ జాతుల సమస్యకు వీలైనంత త్వరలో ఓ శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడం అత్యవసరం. ప్రపంచ స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రధాని మోడీకి ఈ సమస్యను పరిష్కరించడం పెద్ద కష్టమేమీ కాదు. అందుకు కావలసింది సంకల్పమే. అది జరగనంత కాలం మణిపూర్ రావణకాష్ఠం లాగా రగులుతూనే ఉంటుంది.

# వైసీపీలో జాయినింగ్స్ కు గ్రీన్ సిగ్నల్

గుంటూరు, జూన్ 11,

వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

# రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...

విజయవాడ, జూన్ 11,

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శానమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదురుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాధులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించి రాజీనామాలు ఆమోదిస్తారని చెబుతున్నా ఏడాది కాలం పూర్తి అవుతున్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

# సింగర్ మంగ్లీ బర్త్ డే పార్టీలో గంజాయి

హైదరాబాద్, జూన్ 11

ప్రముఖ సింగర్ మంగ్లీ బర్త్ డే పార్టీ హైదరాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి తన స్నేహితులకు పార్టీ ఏర్పాటు చేశారు. చేవెళ్లలోని త్రిపురా రిసార్ట్‌లో ఈ బర్త్ డే పార్టీ జరిగినట్లుగా సమాచారం. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు త్రిపురా రిసార్ట్‌పై దాడులు నిర్వహించి.. భారీగా విదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. గంజాయి పాజిటివ్ రిపోర్ట్ వచ్చిన వారిపై కేసు నమోదు చేశారు చేవెళ్ల పోలీసులు.సింగర్ మంగ్లీ.. తెలంగాణ ఫోక్ సాంగ్స్?తో పాపులర్ అయ్యింది. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకూ మంగ్లీ పాడని పాట లేదు. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన గాత్రంతో మెస్మరైజ్ చేసింది. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ఆలపించింది మంగ్లీ. న్యూస్ యాంకరింగ్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన మంగ్లీ.. ఆ తర్వాత ప్రైవేట్ పాటలతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా బతుకమ్మ, బోనాలు, శివరాత్రి పాటల ద్వారా తనకంటూ ఓ ఫేమ్ క్రియేట్ చేసుకుంది. ఇక ఇప్పుడు సినిమాలు, ఈవెంట్లలో పాటలు పాడుతూ బిజీగా ఉంటుంది.కెరీర్ మంచి ఫాంలో ఉండి.. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న మంగ్లీ..ఇప్పుడు ఇలా వివాదంలో చిక్కుకోవడం షాకిస్తుంది. ఇన్నాళ్లు పల్లె పాటలతో అలరించిన మంగ్లీ బర్త్ డే వేడుకలలో డ్రగ్స్ లభించడం ఇప్పుడు ఇండస్ట్రీలోనే హాట్ టాపిక్ గా మారింది.

# డ్యాన్సతో దుమ్ము రేపారు

హైదరాబాద్, జూన్ 11

దివ్వెల మాధురి పెద్ద కుమార్తె వాణి ఫంక్షన్ హైదరాబాదులో అట్టహాసంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ ఫంక్షన్ లో ఓఒఅ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట తెగ సందడి చేసింది. స్టెప్పులతో ఈ జంట చేసిన స్టేజ్ పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. మిరిమిట్లు గొలిపే లైటింగ్, కలర్ ఫుల్ బ్యాక్ గ్రౌండ్, భారీ డెకరేషన్ తో పెద్ద స్టేజ్ నే ఏర్పాటు చేశారు. అందుకు తగ్గట్టు కాస్ట్లీ కాస్ట్యూమ్స్ తో ఓల్డ్ సాంగ్స్ కి తగ్గ స్టెప్స్ వేసి స్టేజ్ ను షేక్ చేశారు దువ్వాడ, దివ్వెల జంట.దువ్వాడ, దివ్వెల జంట స్వస్థలం శ్రీకాకుళం జిల్లా అయినప్పటికీ వకుళ సిల్క్స్ పేరిట ఈ జంట హైదరాబాద్ లో వస్త్ర వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. దీంతో ఇటీవల ఎక్కువగా ఈ జంట హైదరాబాద్ లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మాధురి తన కుమార్తె ఆఫ్ శారి ఫంక్షన్ ను హైదరాబాద్ లోనే జరిపించారు. ఈ వేడుకను శంషాబాద్ శివారులోని ఓ రిసార్ట్‌లో నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రియుడు దువ్వాడ శ్రీనివాస్ ఈ ఫంక్షన్ లో అంతా తానై వ్యవహరించారు. ఈ ఫంక్షన్ కి శ్రీకాకుళం జిల్లాకి చెందిన సెలెక్టెడ్ పర్సన్ ని ఆహ్వానించారు. హైదరాబాద్ లోని పలువురు రియల్టర్లు, సినీ ఆర్టిస్టులు హాజరయ్యారు.

====================

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

విజయవాడ, జూన్ 11,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

# 10 మంది డేంజర్ లోనే...

విశాఖపట్టణం, జూన్ 11, (న్యూస్ పల్స్)

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే సరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజామస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అద్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

# తెలంగాణ ఉద్యమకారుల నిరసన

హైదరాబాద్‌పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవిరెడ్డి ధ్వజమెత్తారు.

హైదరాబాద్ నాంపల్లి లోని గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు మోసం చేశారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం రం ఉద్యమకారులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.రాహుల్, సోనియా గాంధీ ఇచ్చిన హామీలు మేరకే రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పి మొండి చేయి చూపించారని మండిపడ్డారు.నాటి తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు.

# కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు

హైదరాబాద్, జూన్ 11

శ్వరం లాంటి ప్రాజెక్టును వేరే దేశాల్లో కట్టిఉంటే గొప్పగా కీర్తించి సత్కారాలు చేసే వాళ్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ కుసంస్కారం, కుళ్లు రాజకీయాలు ఉన్న భారత్‌లో ఇలాంటివి ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. కేసీఆర్‌ను ఎలాగైనా ఇరికించాలన్న కుట్రతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టును ఇలా బద్నా చేసేందుకు కుయుక్తులు పన్నారని అన్నారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు ఇచ్చిన ప్రజంటేషన్ చూసి ఉంటే కచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అవగాహన వచ్చేది అని అన్నారు కేటీఆర్. ఉన్న అనుమానాలు, అపోహలను క్లియర్ చేసేలా ఆ ప్రజంటేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఒక ప్రాజెక్టు కట్టాలని, ఎంత డబ్బులు పెట్టానలే, ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే విషయాలు గురించి ఆలోచించి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాయని అన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను అమలు పరచాల్సింది ప్రభుత్వ యంత్రాంగమని తెలిపారు. ఇందులో దాచడానికి దాపరికం ఏం లేదన్నారు. ఈ దేశంలో మాత్రం ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు మారిపోయిందన్నారు కేటీఆర్. మేడిగడ్డపై ఏదో జరిగిందని ఓ నాయకుడు అంటే అవును జరిగిపోయిందని మరో వ్యక్తి మాట్లాడుతున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాలు ఎక్కువైపోయి బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. కాళేశ్వరం వల్ల జరిగిన మంచి ప్రజలకు తెలుసన్నారు కేటీఆర్. ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం జరిగిందో లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఎంత దిగుబడి వచ్చిందో కూడా ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఇదంతా మంత్రివర్గ నిర్ణయమని ఈటల రాజేందర్ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఈ నిర్ణయంలో ప్రతి మంత్రి భాగమై ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. ఇంత ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసిన వ్యక్తిగా కేసీఆర్‌కు వేరే దేశాల్లో అయితే పురస్కారం ఇచ్చే వాళ్లు అని అన్నారు కేటీఆర్. భారత దేశంలో ఈ మధ్య నాలుగేళ్ల కాలంలో ఇలాంటి ప్రాజెక్టును పూర్తి చేసిన ప్రాజెక్టు ఆసాధ్యమన్నారు. నర్మదా, బాక్రానంగల్, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు దశాబ్దాలు కట్టారని గుర్తు చేశారు. కానీ అద్భుతం చేసిన కేసీఆర్‌కు కమిషన్లు, నోటీసులు, విచారణ పేరుతో వేధింపులు లభిస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి తనకు పిల్లను ఇచ్చిన మామ దగ్గర కూర్చొని నేర్చుకుంటే మంచిదన్నారు కేటీఆర్. ఐదు నిమిషాలు కూర్చొని బుద్ధి జ్ఞానం తెచ్చుకుంటే బెటర్ అన్నారు. 94వేల కోట్ల ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అని తెలివితక్కువోడే అంటారనే మాటలు గుర్తు చేశారు. ఆ తెలివి తక్కువ వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. వంద కంపోనెంట్స్ ఈ ప్రాజెక్టులో ఉంటే కేవలం మేడిగడ్డ వద్ద జరిగిన రెండు పిల్లర్లు పగుళ్లు వచ్చిందన్నారు. ఇది కూడా కాంగ్రెస్ నాయకుల ఏదో చిల్లర పని చేసి ఉంటారని సంచలన ఆరోపణలు చేశారు. ఇలాంటి వాటికి భయపడేది లేదన్నారు కేటీఆర్. కచ్చితంగా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వెల్లడించారు. రేపు ప్రజాకోర్టుల్లో ఈ పార్టీలకు శిక్ష పడుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి లాంటి చిల్లరగాడి వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. కేసీఆర్ వెంట్రుక కడా పీకలేరని ఘాటుగా మాట్లాడారు. రేవంత్ గురువునే రాష్ట్రం నుంచి తరిమేసిన చరిత్ర కేసీఆర్‌ది అని చంద్రబాబు అంశాన్ని ప్రస్తావించారు. కచ్చితంగా రేవంత్ రెడ్డికి అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు.

# ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి - హోం మంత్రి అనిత

యస్ రాయవరం,జూన్ 11:

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు.యస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, భూమి పూజ చేసి సంప్రదాయంగా కాడెడ్లతో నాగలి పట్టి పొలం దున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ 80 శాతం రాయితీపై డ్రోన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, రైతులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్యమన్నారు. డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులను సులభతరం చేసుకుంటున్నారని చెప్పారు.

రైతుల సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతు దేశానికి వెన్నెముకలాంటివారని అభిప్రాయపడ్డారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సు దగ్ధం..ప్రయాణికులు క్షేమం

అనకాపల్లి

అనకాపల్లి మండలం బగులవాడు వద్ద బస్సు దగ్ధం అయింది. కార్మికులతో వెళ్తున్న లారస్ పరిశ్రమకు చెందిన బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ తో బస్సు దగ్ధం అయింది. కార్మికులు భయంతో బస్సు దిగి పరుగులు పెట్టీ ప్రాణాలు దక్కించుకున్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ శకటంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

==============================చీచీ

# డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి

నెల్లూరు, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 12న ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' వేడుకలను నిర్వహించనుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో ఈ కార్యక్రమం జరగనుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు వంటి హామీలను నెరవేర్చింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది. డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12తో ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా సీఎస్ ఆదేశించారు.మరోవైపు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 175 స్థానాలకు 164 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది.11 సీట్లకు పరిమితమైన వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఏడాది పాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ.. అమరావతి అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. ఏ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అంటూ తమ ప్రభుత్వం ప్రాధాన్యాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలినాళ్లలోనే క్లారిటీ ఇచ్చారు.అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది.పార్టీల సంగతికి వస్తే మూడు కూటమి పార్టీల మధ్య మంత్రిత్వ పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పదవుల వరకూ.. పరస్పర అవగాహనతో పాలన సాగుతోంది. అలాగే ప్రభుత్వం డిజిటల్ పాలనపై ఎక్కువ దృష్టి పెడుతోంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను ప్రజలకు చేరువ చేశారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. అయితే సూపర్ సిక్స్ హామీల అమలు వేగంగా జరగట్లేదని కొన్ని చోట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. విపక్షం వైసీపీ కూడా ఇదే ప్రధాన అస్త్రంగా విమర్శలు చేస్తోంది.

# సిద్ధమవుతున్న తల్లికి వందనం పథకం

తిరుపతి, జూన్ 11,

పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే.. అది 'విద్య'. జీవితాలను మార్చేసే ఆయుధం చదువే. అలాంటి చదువు.. పేదరికం కారణంగా ఏ పిల్లవాడికీ దూరం కాకూడదు. ఈ లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం 'తల్లికి వందనం' . పేదరికం కారణంగా విద్యను మధ్యలోనే ఆపకుండా విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం ఉద్దేశ్యం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో ఈ పథకం ఒకటి. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం, గత ప్రభుత్వ 'అమ్మ ఒడి' పథకం వివరాలు, వాటి మధ్య తేడాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి..

తల్లికి వందనం పథకం అంటే ఏమిటి?

పేద పిల్లలు చదువును మధ్యలోనే ఆపకుండా కొనసాగించేందుకు తల్లికి వందనం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా ఇది వర్తిస్తుంది. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఈ సాయం అందిస్తారు. ఈ మొత్తాన్ని తల్లి బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారు.

తల్లికి వందనం పథకం అర్హతలు:

దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అయి ఉండాలి.

విద్యార్థి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో చదువుతుండాలి.

విద్యార్థికి కనీసం 75% హాజరు తప్పనిసరి.

విద్యార్థి తల్లి పేరు మీద బ్యాంక్ ఖాతా ఉండాలి.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలే ఈ పథకానికి అర్హులు (పేదరిక రేఖకు దిగువన ఉండాలి).

ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ తదితర ప్రజా ప్రతినిధుల పిల్లలు ఈ పథకానికి అర్హులు కారు.

తల్లికి వందనం పథకం దరఖాస్తు విధానం:

ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఆయా పాఠశాలల నుంచి డేటాను సేకరించి లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో రూ.15000 జమ చేస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి ఈ పథకం కింద పేరు నమోదు చేయించుకోవచ్చు. కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల కంటే తక్కువ ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుంది.

గత ప్రభుత్వంలో 'అమ్మ ఒడి' పేరుతో ఈ పథకాన్ని అమలు చేశారు. దాదాపుగా అమ్మ ఒడి పథకం కింద లబ్ధి పొందిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూరుతుంది. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. గతంలో అమ్మ ఒడి పథకం కింద ఇచ్చే 15 వేల రూపాయల్లో పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.2000 కట్ చేయగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.15000 మొత్తం తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపింది. ఇక కొత్తగా ఈ పథకం కింద చేరేందుకు ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలను విడుదల చేసే అవకాశం ఉంది.

ఆన్‌లైన్ దరఖాస్తు విధానం:

ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ విధానం అందుబాటులో లేదు. ఈ పథకం కోసం ప్రత్యేకంగా అధికారిక వెబ్‌సైట్, దాని ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని భవిష్యత్తులో తీసుకొచ్చే అవకాశం ఉంది.

తల్లికి వందనం పథకం ధరఖాస్తుకు అవసరమైన పత్రాలు:

ఆధార్ కార్డు (తల్లి మరియు విద్యార్థి)

తల్లి పేరు మీద ఉన్న బ్యాంక్ ఖాతా వివరాలు

పాఠశాల రికగ్నిషన్ సర్టిఫికెట్ (లేదా విద్యార్థి ప్రస్తుత పాఠశాల నుండి ధృవీకరణ)

ఆదాయ ధృవీకరణ పత్రం

అడ్రస్ ప్రూఫ్

విద్యార్థి హాజరు వివరాలు

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (విద్యార్థి మరియు తల్లి)

లింకింగ్ తప్పనిసరి..

తల్లికి వందనం పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే, విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో అనుసంధానించడం (ఔఖఅఎ లింకింగ్) తప్పనిసరి. సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. లేదా నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఆధార్‌ను లింక్ చేసుకునే అవకాశం ఉంది. మీ సేవా కేంద్రాల ద్వారానూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఎన్‌పీసీఐ లింకింగ్ అయ్యిందో, లేదో కూడా మీ సేవా కేంద్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఔఖఅఎ అధికారిక వెబ్‌సైట్ ఫ్టబిబిజూబ:/ /లిలిలి.నిజూఇతి.నీతీణ.తిని ద్వారా కూడా చెక్ చేసుకోవచ్చు.బ్యాంక్ ఖాతాతో ఆధార్‌ను లింక్ చేయడం వల్ల లబ్ధిదారుల గుర్తింపు తేలిగ్గా ఉంటుంది. అంతేకాకుండా ఈ పథకం నిధులు పక్కదారి పట్టే అవకాశం ఉండదు. పథకం పారదర్శకంగా అమలు చేసేందుకు వెసులుబాటు కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.దీంతో పాటు తల్లి, వారి పిల్లల వివరాలను హౌస్ హోల్డ్ డేటా బేస్‌లో నమోదు చేయించుకోవాలి. హౌస్ హోల్డ్‌లో కూడా ఈకేవైసీ చేయాలి. విద్యార్థి తల్లి బ్యాంక్ అకౌంట్‌కు ఈకేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేసి ఉండాలి.

తల్లికి వందనం స్కీమ్ ఎంపిక ప్రక్రియ:

దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి ఆధారంగా అర్హత ప్రమాణాలను గుర్తిస్తారు.

కుటుంబం ఆర్థిక స్థితి, విద్యార్థి హాజరు శాతం లాంటి అంశాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తారు.'తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యకు మద్దతుగా కూటమి ప్రభుత్వం తీసుకున్న కీలక చర్య. గతంలో అమలు చేసిన 'అమ్మ ఒడి' పథకంతో పోలిస్తే, 'తల్లికి వందనం'లో రెండు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా వారందరికీ ఆర్థిక సహాయం అందుతుంది. అదేవిధంగా ఎలాంటి కటింగ్స్ లేకుండా పూర్తిగా రూ.15,000లను తల్లి ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో తోడ్పడుతుందని ఆశిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో విడుదల కానున్నాయి.

# పది రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన యోగాంధ్ర

## 2 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న యోగాభిలాషులు

విజయవాడ

ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను దాటి ముందుకు సాగుతోందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాంల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించింది. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్ మరియు వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర లక్ష్యాన్ని దాటి నమోదైన ప్రగతి. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయని అన్నారు.

==============================

# క్రికెట్ లవర్స్ కు గుడ్ న్యూస్

విశాఖపట్టణం, జూన్ 11

విశాఖపట్నం వాసులకు గుడ్ న్యూస్.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని క్రికెట్ అభిమానులకు ఇది పండగలాంటి వార్తనే చెప్పొచ్చు. ఎందుకంటే ప్రపంచకప్ మ్యాచులను వీక్షించే అవకాశం దక్కనుంది. అది కూడా ఒకటీ రెండు కాదు. ఏకంగా ప్రపంచకప్ మ్యాచ్‌లను ఐదింటిని చూసే అవకాశం దక్కింది. త్వరలోనే మహిళల వన్డే ప్రపంచకప్ 2025 జరగనున్న సంగతి తెలిసిందే. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ఇటీవల వేదికలను ఖరారు చేసింది. అందులో విశాఖపట్నం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్‌కు సంబంధించి ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) వెల్లడించారు.ఐదు ప్రపంచకప్ మ్యాచ్‌లతో పాటుగా ఒక వన్డే మ్యాచ్‌కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు కేశినేని చిన్ని వివరించారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్లు నిర్మించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా కర్నూలు, నెల్లూరులో క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అలాగే త్వరలోనే ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసం ఏసీఏ ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు.45 రోజుల్లోనే విశాఖపట్నం స్టేడియాన్ని ఆధునీకరించామని.. ఈ ఏడాదిలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా నిర్వహించినట్లు కేశినేని శివనాథ్ గుర్తు చేశారు. స్టేడియం అప్‌గ్రేడ్ మీద బీసీసీఐ, ఐసీసీ కూడా సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. దీంతోనే విశాఖపట్నంలో మహిళల ప్రపంచకప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ నుంచి అనుమతి వచ్చినట్లు తెలిపారు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వాన్ని 65 ఎకరాల భూమిని కోరినట్లు కేశినేని శివనాథ్ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లా క్రికెట్ సంఘాలకు అందించే గ్రాంటును కూడా 20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచినట్లు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని వివరించారు.

# చింతలపూడి మండలంలో అక్రమ మట్టి తోలకాలు పట్టించుకోని అధికారులు

ఏలూరు

చింతలపూడి టౌన్ లో పెద్ద చెరువు నుండి ట్రాక్టర్లతో మట్టిత్వాలకాలు చింతలపూడి మెయిన్ రోడ్ లో నుండి ఫైర్ స్టేషన్ సెంటర్కి మట్టి తోలుతుంటే ఆ వైపు చూడని చింతలపూడి రెవెన్యూ అధికారులు ఎందుకని వాళ్లతో లాలూచీ పొందారా ? ఎందుకని పట్టించుకోవడం లేదు వాళ్ళ దగ్గరి నుంచి ఏమైనా ముడుపులు అందుతున్నాయా? అధికార పార్టీ వాళ్ళు ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారా ? ఎందుకని రెవెన్యూ వారు పట్టించుకోవడం లేదు కారణం ఏంటి???

మొన్న పట్టాయిగూడెం గ్రామంలో మట్టి తోలుతుంటే ఇదే మీడియా గ్రూపులో పెడుతుంటే ఆ ఊరు ఒక నాయకుడు ఫోన్ చేసి ఎమ్మార్వో కి చెప్తే మీరు మట్టి తోలుకోండి అని చెప్పిన వైనం.ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు రెవిన్యూ అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ??

# మైలవరం అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం ఎంపి చిన్ని

మైలవరం స్వర్ణాంధ్ర విజన్ -2047 కి సంబంధించి తయారైన మైలవరం నియోజకవర్గ డాక్యుమెంటేషన్ పైగొల్లపూడి సాయిదత్తా కళ్యాణ మండపంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హజరయ్యారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం విజన్ -2047 లో భాగంగా రాబోయే కాలంలో మైలవరం నియోజకవర్గ అభివృద్ధికై చేయాల్సిన పనులు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో చర్చించారు. అమరావతి రాజధానికి అతి సమీపంలో వున్న మైలవరం నియోజవర్గం రాజధానికి ముఖ ద్వారం. విజయవాడ, అమరావతికి ముఖ ద్వారంగా వున్న మైలవరం నియోజకవర్గంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, టూరిజం, స్పోర్ట్స్, ఇండస్ట్రీ పరంగా అభివృద్ధికి అవకాశం. మైలవరం అభివృద్ధి విజయవాడ, అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆధారపడి వుంది. మైలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేశామని ఎంపి అన్నారు.

# సైయెంట్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

ఉండవల్లి

ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్(అఎతివనిబి) ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్(అఎతివనిబి) ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి

==============================

## సీఐఎస్ఎఫ్ వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

విశాఖ జూన్ 11,

స్టీల్ ప్లాంట్ వద్ద బుధవారం తెల్లవారు జామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వడ్లపూడి నుంచి ఉదయం ఇద్దరు ఎంప్లాయిస్ విధులకు వస్తుండగా కోకో వైన్స్ నుంచి వస్తున్న సిఎస్ఎఫ్ వాహనం వీరిని డబుల్ ఆర్ ఎం బస్టాప్ దగ్గర ఢీకొన్నది. ఈ ఘటనలో టూ వీలర్ తో ప్రయాణిస్తున్న ఇద్దరు ఎంప్లాయిస్ కు గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది గాయ పడినవారిని విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్పత్రికి తరలించారు.

## కొత్త టోల్ విధానం..

ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కొత్త విధానం ప్రకారం... అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా కొత్త టోల్ విధానాన్ని అమలు చేయనుంది. దీని ద్వారా జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భారీ ఉపశమనం లభించనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త టోల్ విధానం వచ్చే వారం లేదా పది రోజుల్లో అమలులోకి రావచ్చు. టోల్ వసూలుకు సంబంధించిన ప్రస్తుత వ్యవస్థను మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా, సరసమైనదిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కొత్త విధానం ప్రకారం? అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి. అంటే, ఒక వాహనం కేవలం 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఎక్స్‌ప్రెస్‌వే లేదా జాతీయ రహదారిని ఉపయోగించినట్లయితే, దానికి అనుగుణంగానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ దూరం ప్రయాణించే వారికి కూడా పూర్తి టోల్ స్లాబ్‌ను చెల్లించాల్సిన పరిస్థితి నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఒక టోల్ ప్లాజాను దాటితే, ఎంత దూరం ప్రయాణించినా నిర్దిష్ట రుసుము చెల్లించాల్సి వస్తుంది. కొత్త విధానంతో ఈ సమస్య పరిష్కారమవుతుంది. కొత్త వ్యవస్థలో ప్రతి టోల్ బూత్ వద్ద అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, ఫాస్టాగ్ ద్వారా వాహనదారుల బ్యాంకు ఖాతా నుండి టోల్ మొత్తం ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. ఈ సాంకేతికత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, ఫాస్టాగ్‌లను కలిపి పనిచేస్తుంది. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద ఏర్పడే పొడవైన క్యూలు, ట్రాఫిక్ జామ్‌ల నుండి విముక్తి లభిస్తుంది. అంతేకాకుండా, టోల్ దొంగతనం, మోసాలపై కూడా అడ్డుకట్ట పడుతుంది. ప్రయాణికులు టోల్ ప్లాజాల వద్ద ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు, ఇది సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ కొత్త టోల్ విధానం ప్రస్తుత వ్యవస్థతో పోలిస్తే మరింత పారదర్శకంగా, వినియోగదారునికి అనుకూలంగా ఉంటుంది. టోల్ మొత్తం నేరుగా వాహన యజమాని ఖాతా నుండి కట్ అవుతుంది. కాబట్టి నగదు లావాదేవీలు, వివాదాలకు అవకాశం ఉండదు. ప్రయాణికులు పదే పదే ఆగాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వం ఈ కొత్త చొరవ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ట్రాఫిక్ జామ్‌లు, ఇంధన వృధా, సమయం వృధాను కూడా తగ్గిస్తుంది. కొత్త టోల్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారులపై ప్రయాణించడం గతంలో కంటే మరింత చౌకగా, వేగంగా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆశిస్తున్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. ఎందుకంటే వస్తువుల రవాణా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.

## బీజేపీ నేతల అరెస్టు

కూకట్ పల్లి

కెపిహెచ్ బి కాలనీలో జరుగుతున్న హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలంపాటను అడ్డుకునేందుకు వచ్చిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి కె.పి. హెచ్.బి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

పేద మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పడిన హౌసింగ్ బోర్డ్ వ్యాపారం చేయడం ఏమిటని భాజపా కూకట్ పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు ప్రశ్నించారు. వేలం పాటను నిలిపివేసి ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగించాలని, బీదవారికి అందించాలని డిమాండ్ చేసారు. కూకట్పల్లి కెపిహెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాలులో బుధవారం 11 గంటల నుండి తెలంగాణా హౌసింగ్ బోర్డులోని 18 ప్లాట్ల వేలం పాట కొనసాగింది. వేలం పాటను అడ్డుకొనే ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసారు. వేలం సాఫీగా నిర్వహించేందుకు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేసారు.

## ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని మాంగళ్య షాపింగ్ మాల్ సీజ్

హైదరాబాద్

చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మాంగళ్య షాపింగ్ మాల్ ను జీహెచ్ఎంసి అధికారులు బుధవారం నాడు సీజ్ చేసారు. బహుళ అంతస్తులు నిర్మించిన భవనానికి ఆక్యుపేన్సి సర్టిఫికెట్ లేకుండా మాంగల్య షాపింగ్ మాల్ను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దాంతో జిహెచ్ఎంసి సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ అధికారులు షాపింగ్ మాల్ ను సీజ్ చేసారు.

## నర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష

విజయవాడనర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి వెల్లడించారు. 2800 సీట్లు గత సంవత్సరం నర్సింగ్ లో మిగిలిపోయాయి. నర్సుల కొరత మనకు చాలా ఉంది. ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలామంది మిడిల్ ఈస్ట్ దేశాలకు వెళ్ళిపోతున్నారు. (

## బూతు పురాణం ఆగేదెప్పుడు

విజయవాడ, జూన్ 11,

అదేదో సినిమాలో జూనియర్ ఎన్టీఆర్.. బాబాయ్ బూతు అంటూ చెవులు మూసుకుంటాడు.. తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటాడు.. గుర్తొచ్చింది కదా. ఇప్పుడు ఏపీ రాజకీయాలు కూడా అలానే ఉన్నాయి. అత్యంత దారుణంగా ఉన్నాయి. ప్రతిపక్షం, అధికార పక్షం ఏమాత్రం తగ్గకుండా బూతులు వాడటంలో పీహెచ్ డీ చేశాయి. ఇటీవల ఓ ఛానల్లో అమరావతి గురించి చర్చ జరిగినప్పుడు.. డిబేట్ ప్యానెల్ లో ఉన్న ఓ జర్నలిస్టు నెత్తి మాసిన వ్యాఖ్యలు చేశారు. అడవులుగా మాట్లాడారు. ఆ తర్వాత అది రాజకీయంగా దుమారాన్ని రేపింది. ఒక రకంగా అధికార పార్టీకి అనుకొని ఆయుధాన్ని ఇచ్చింది. ఇంకేముంది ఆంధ్రప్రదేశ్లో మంటలు మండటం మొదలైంది. కొంత కాలంగా సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న కూటమి ప్రభుత్వం.. ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకున్నది. ప్రతిపక్ష వైసిపి మీద దుమ్మెత్తి పోస్తోంది. ఇక ఈ వ్యవహారంలోకి రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతులు ప్రవేశించడంతో వివాదం మరింత పెరిగింది. అది ఏకంగా సాక్షిలో పనిచేసే సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుకు దారితీసింది. ఇక అప్పటినుంచి ఏపీలో రాజకీయ రచ్చ మరింత పెరిగిపోయింది.. ఇది ఎక్కడదాకా దారితీస్తుందో తెలియదు కానీ.. ఇప్పటికైతే మంటలు బీభత్సంగా మండేస్తున్నాయి. వైసీపీ అనుబంధ ఛానల్ లో వచ్చిన వ్యాఖ్యల నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తుంది అనే ఓ చానల్లో డిబేట్ పెట్టారు. ఈ డిబేట్ లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మాట్లాడారు.. ఇటీవల జరిగిన పరిణామాలను, ఇతర విషయాలను విషయాలను ఆ డిబేట్ నిర్వహించే జర్నలిస్ట్ ప్రస్తావించగా.. రేణుకా చౌదరి ఆగ్రహంతో ఊగిపోయారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆమె తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. అసలు జగన్ పుట్టగానే విజయమ్మ గొంతు నులిమి చం×× ఉంటే పీడ పోయేదని వ్యాఖ్యానించారు.. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను డిబేట్ నిర్వహించే జర్నలిస్టు ఖండించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. నాడు కొమ్మినేని శ్రీనివాసరావు డిబేట్ నిర్వహిస్తుంటే ఎవరో చేసిన వ్యాఖ్యలను తమ పార్టీకి ఆపాదించారని.. తమ పార్టీ నాయకుడిని విమర్శిస్తున్నారని.. ఇప్పుడు మరి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఛానల్ లో రేణుకా చౌదరి ఈ తీరుగా వ్యాఖ్యలు చేశారు.. ఈ లెక్కన చంద్రబాబుకు కూడా వాటిని ఆపాదించాలా? అంటూ వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు."ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు ఇబ్బంది పెడుతున్నారు. ఇచ్చిన హామీలను అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.. టీవీలలో చర్చ వేదికలు నిర్వహిస్తుంటే అరెస్టులు చేస్తున్నారు.. ఒకరకంగా హక్కుల హననానికి పాల్పడుతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఏదో ఒక మాట నోరు జారి అన్నందుకు విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. మరి ఇప్పుడు మీ అనుకూల చానల్స్ లో ఇలాంటి డిబేట్ నిర్వహిస్తే దాన్ని ఏమనుకోవాలి.. ఏకంగా గొంతు నులిమి.. అని వ్యాఖ్యలు చేస్తే వాటిని ఎలా చూడాలి.. ఇంత దారుణంగా ప్రవర్తిస్తున్న మీ మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి.. అధికారంలో ఉన్న కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది అనుకుంటున్నారా.. ఇది ప్రజాస్వామ్యం కాదా.. ఇక్కడ అధికార పార్టీకి మాత్రమే హక్కులు ఉంటాయా.. ప్రతిపక్ష పార్టీకి హక్కులు ఉండవా" అంటూ వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. అయితే దీనికి పోటీగా కూటమి ప్రభుత్వ నాయకులు కూడా గతంలో ఉన్న వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అటు కూటమి.. ఇటు వైసిపి మధ్య ఒక రకమైన ప్రచ్ఛన్న యుద్ధం ఆంధ్రప్రదేశ్లో సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

## కొత్త రికార్డులను రాస్తున్న వైట్ మెటల్

ముంబై, జూన్ 11,

వెండి ధరలు ఇటీవల కాలంలో పెట్టుబడిదారులను ఇన్వెస్టర్లను బాగా ఆకర్షిస్తున్నాయి. రోజురోజుకూ రికార్డులను తిరగరాస్తున్న వెండి ధరలు ఇప్పుడు కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం.. ఈ దీపావళి నాటికి వెండి ధరలు కిలోకు రూ.1.30 లక్షలు దాటే అవకాశం ఉంది. ఈ అంచనా కేవలం ఇన్వెస్టర్లకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఒక పెద్ద సంకేతం. మరి వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? భవిష్యత్తులో ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు వివరంగా చూద్దాం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర కిలోకు రూ.1.25 లక్షల నుండి రూ.1.30 లక్షల వరకు వెళ్లవచ్చని ఆయన అంచనా వేశారు. దీనికి అతి పెద్ద కారణం ప్రపంచ మార్కెట్‌లో సాంకేతిక బ్రేకౌట్ అని ఆయన తెలిపారు. ఇటీవల వెండి అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 37 డాలర్ల స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల పారిశ్రామిక డిమాండ్ పెరిగింది. వెండి దాదాపు 53-56శాతం వరకు పారిశ్రామిక రంగాల్లో ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, 5ఉ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి వాటిల్లో దీనికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. అజయ్ కేడియా చెప్పినట్లుగా.. ప్రస్తుతం గోల్డ్-సిల్వర్ నిష్పత్తి 91 దగ్గర ఉంది. దీని అర్థం ఏంటంటే.. బంగారంతో పోలిస్తే వెండి ఇంకా పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉంది. చరిత్రలో ఈ నిష్పత్తి 90 కంటే ఎక్కువ ఉన్నప్పుడు, అది తగ్గినప్పుడు వెండి ధరలు వేగంగా పెరిగేవి. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ తాజా నివేదిక ప్రకారం.. వెండి సరఫరాలో కొరత, డిమాండ్ పెరుగుదల కారణంగా.. ఇది వరుసగా ఐదవ సంవత్సరం కూడా లోటులో ఉంది. ఈ లోటు ధరలను మరింత పెంచుతోంది. వెండిలో పెట్టుబడులను పెంచడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ పాత్ర చాలా కీలకమైనది. గతంలో ధనతేరస్ లేదా అక్షయ తృతీయ వంటి పండుగలకు మాత్రమే వెండిని కొనేవారు. కానీ ఇప్పుడు ప్రజలు దీనిని ఒక పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు. డిజిటల్ వెండి, ఈటీఎఫ్‌ల ద్వారా చిన్న ఇన్వెస్టర్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా మల్టీ-అసెట్ ఫండ్స్‌లో వెండిని చేర్చడం ప్రారంభించాయి. దీనివల్ల దీని ప్రజాదరణ మరింత పెరిగిందికేడియా అంచనా ప్రకారం.. వెండి ధరలు ఈ సంవత్సరం చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి రూ. 1.30 లక్షలకు చేరుకోవచ్చు. గత 60 రోజుల్లో వెండి 24శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరాలో కొరత, పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుదల కారణంగా వెండి ఈ జోరు కొనసాగించే అవకాశం ఉంది. బంగారంతో పోలిస్తే వెండిని రాబడి కోసం ఒక మంచి ఎంపికగా పరిగణిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లాంగ్ టర్మ్ పెట్టుబడికి ఇది ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే వెండిపై ఒక కన్ను వేసి ఉంచండి. వెండి ధరలు తమ రికార్డులను బద్దలు కొట్టి, కొత్త రికార్డులను సృష్టించవచ్చు.

## అమెరికాలో లూటీ...

లాస్ ఏంజిల్స్, జూన్ 11,

అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్వేత దేశంలో స్థిరపడిన ఇతర దేశస్తులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అమెరికాలో కూడా అత్యంత అధ్వానమైన పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది. పిల్లిని ఒక గదిలో బంధిస్తే.. దానిపై దాడికి పాల్పడితే అది ఒక్కసారిగా ప్రతి దాడి చేసినట్టు.. లాస్ ఏంజిల్స్ లో కూడా పరిస్థితి అలానే ఉంది. అక్కడ ప్రజలు నిర్బంధించడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. పోలీసులపై దాడులు చేసే స్థాయికి దిగజారింది. అయితే కొంతమంది నిరసనకారులు సహనం కోల్పోయి అడ్డగోలుగా విధ్వంస కార్యక్రమాలు చేపడుతున్నారు. దుకాణాలలో లూటీలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. అందువల్లే అక్కడ పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. షాపింగ్ మాల్స్ మూసివేసినప్పటికీ దొడ్డి దారిన వెళ్తున్న నిరసనకారులు వాటిలో ఉన్న సామాగ్రి.. డబ్బులు దొంగిలిస్తున్నారు. అయితే ఈ తరహా దారుణాలు గత రెండు రోజుల వ్యవధిలో పెరిగిపోయాయని గ్లోబల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచానికి నాగరికత నేర్పామని గొప్పలు చెప్పే అమెరికాలో ఇటువంటి దారుణాలు చోటు చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కూడా ఒక సాధారణ దేశమేనని.. దానిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని వారు ఉటంకిస్తున్నారు. " అమెరికాలో కూడా అంత గొప్పగా పరిస్థితి లేదు. ఇప్పటికే ట్రంప్ ఆధ్వర్యంలో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. రోజురోజుకు ప్రజలలో ఆగ్రహం పెరుగుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో అమెరికా పరపతిని తగ్గిస్తున్నాయి.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. ఇప్పటికైతే జరుగుతున్న దారుణాలు విపరీతమైన పరిణామాలకు కారణమవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుందని" నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అమెరికా అధికార ప్రభుత్వం చొరవతీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

## శెట్టిబలిజలను బీసీల్లో చేర్చాలి

హైదరాబాద్పదేళ్లుగా రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగలలో రాయితీ లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శెట్టిబలిజ కులస్తులకు మద్దతు ఇస్తున్నామని అన్నారు శేరిలింగంపల్లి శాసనసభ్యుడు, పి ఎస్ సి చైర్మన్ ఆరేకపూడి గాంధీ. శెట్టిబలిజ కులాన్ని బీసీల్లో చేర్చాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ తులసి వనం దగ్గర నుంచి బీసీ కమిషన్ కు విన్నవించుకోవడానికి ర్యాలీగా వెళుతున్న శెట్టి బలిజ కులస్తులకు ఆయన, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరిరావు తో కలిసి ర్యాలీలో పాల్గొని మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిన సమయం నుంచి అప్పటి ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బీసీ జాబితాలో చేర్చలేదని ఇప్పుటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బీసీ కమిషన్ వినతిపత్రం తీసుకొని బీసీ జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజల తరఫున మేము వారికి అండగా ఉండి న్యాయం చేస్తామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో భద్రత చర్యలపై తనిఖీ చేసిన ఎసిపి.

గోదావరిఖని:

సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలి :

గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్.

రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్ లో భద్రత చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు, భద్రత సిబ్బంది పనితీరు మరియు హాస్పిటల్ ల లోని వార్డ్స్, పరిసరాలను గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి సందర్శించి, పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం, భద్రత, ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనల గురించి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్ ల గురించి మొదలైన విషయాలపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసీపి హాస్పిటల్ అధికారులతో సూపరడెంట్స్ తో మాట్లాడుతూ... ప్రభుత్వ, సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారు. అదేవిదంగా కొంతమంది అనుమానస్పదంగా హాస్పిటల్ ప్రాంతం లలో తిరుగుతుంటారు. గతంలో కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయంలో ఎవరైనా మరణించిన సందర్భాలలో బంధువులు కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. ముందస్తు భద్రత, రక్షణ లో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్ మరియు ఎగ్జిట్ మెయిన్ రోడ్లపై మరియు ఆస్పత్రి ఎంట్రెన్స్ వద్ద అదేవిదంగా ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్ వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ లలో, వార్డ్స్ ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరు ను ఎప్పటికప్పుడు చూడాలి. పని చేయని వాటిని మెయింటెన్స్ చెక్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్ లు అని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా నీడలో ఉండే విధంగా హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరుపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ల ఆర్ ఎం ఓ లు, సూపరిండెంట్స్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలి. -డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కు యుటిఎఫ్ వినతి

బద్వేలు

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీలలో ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సావిత్రమ్మలను సస్పెండ్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. కడపలోని స్కౌట్ హాలు నందు విద్యాశాఖ నిర్వహిస్తున్న బదిలీల్లో ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు జరిగిన తీవ్ర నష్టాన్ని వివరిస్తూ బుధవారం ఉదయం కలెక్టరేట్లో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరీకి ఇస్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. మంగళవారం చేపట్టిన మాన్యువల్ కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతోపాటు మధ్య రాత్రి 1:30 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిలిచిపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్థ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ తోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుక వెళుతున్నట్లు వారు వివరించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# ఏపీలో 10 గంటల పని

విజయవాడ, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు పరిశ్రమల పని గంటలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రైవేటు రంగంలో పని చేసే ఉద్యోగులు పది గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల కోసం కార్మిక చట్టాల్లో భారీ మార్పులు చేపట్టింది. సవరించిన 'ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం' ప్రకారం ఇప్పటి వరకు 9 గంటలు పని చేసిన ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులు రోజుకు గరిష్టంగా 8 గంటలు పని చేయడానికి పరిమితి ఉండేది. కొత్త రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెట్టుబడులు భారీగా ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో పని గంటల పెంపు కూడా ఒకటి. మ్యాన్‌పవర్ అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పని గంటలు కూడా 10 గంటలు చేస్తే పరిశ్రమలు వచ్చేందుకు మొగ్గు చూపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పదేళ్ల క్రితం 8 గంటలుగా ఉన్న వర్కింగ్ అవర్స్‌ను 9 గంటలకుపెంచారు. ఇప్పుడు సెక్షన్ 54 కింద మార్పులు చేర్పులు చేసి 10 గంటలు చేశారు. దీనితో పాటు సెక్షన్ 55లో కూడా సవరణలు చేశారు. మొదట ఐదు గంటల పని తర్వాత అరగంట విరామం తప్పనిసరిగా ఉండేది, దీనిని ఇప్పుడు ఆరు గంటల పని తర్వాత ఒక గంట విరామంగా మార్చారు.ఓవర్ టైం గరిష్ట పరిమితిలో కూడా మార్పులు చేశారు. మొదట ఇది 75 గంటలు ఉండగా, ఇప్పుడు 144 గంటలకు పెంచారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల మంత్రి కె. పార్థసారథి మాట్లాడుతూ, ఈ మార్పులు ప్రభుత్వ "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంలో భాగమని అన్నారు. నిబంధనలను కొద్దిగా సడలించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ పెట్టుబడులు వస్తాయని, వ్యాపారం చేయడం సులభం అవుతుందని ఆయన అన్నారు.పని గంటలు పెంచడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. కొత్త నిబంధనల కారణంగా ఫ్యాక్టరీ యజమానులు కార్మికులతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ, అంటే రెండు గంటలు అదనంగా పని చేయించుకోవచ్చని వారు అంటున్నారు. దీనివల్ల ఉద్యోగులు రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేయాల్సి రావొచ్చు, ఇది వారి ఆరోగ్యం, వ్యక్తిగత జీవితంపై పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు.భారత్ కార్మిక చట్టాలు, ఫ్యాక్టరీస్ ఆక్ట్-1948, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఆక్ట్-1953 ప్రకారం ఎనిమిది గంటల వర్కింగ్ అవర్స్ మాత్రమే అమలులో ఉంది. కానీ ప్లాంటేషన్స్

# మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మారు 'మూల' స్తంభం

ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి 'అభయహస్తం'

శ్రీధర్ అన్న బాటలో "శీనన్న"

కమాన్‌అన్నకు తోడు కాంగ్రెస్ పార్టీకి చేదోడు...అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్నకు అండగా ఉంటూ తూర్పు మారుమూల మంథని నియోజకవర్గంలో నియోజకవర్గం లో తనదైన శైలిలో యువతతో కలిసి ముమ్మర ప్రచారంలో నిమగ్నమయ్యారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సొంత ఎన్నికల్లాగా నియోజకవర్గంలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు అతడే శీను బాబు.

ఆ ఫలితానికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తింపు ఇచ్చి కీలక పదవి అప్పగించింది. పదవి లేని సమయంలోనే ఎంతో చురుకుగా వ్యవహరించి మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబుకు 33 వేల మెజార్టీ రాగా అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి అభ్యర్థి వంశీకృష్ణకు మంథని నియోజకవర్గంలో 53 వేల మెజార్టీ వచ్చింది. దీంట్లో శ్రీధర్ బాబు తో పాటు శీను బాబు కీలక పాత్ర వహించారు.

కాగా అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే ఒక్క ఫోన్ కాల్ చాలు అతనికి చేస్తే అక్కడికి వాలిపోయి వారి బాగోగులు చూసుకొని వైద్యులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేలా ఆయన డాక్టర్లకు సూచిస్తారు. ఆయనతోపాటు అతని వద్ద ఉండే చూడుకైనా కార్యకర్తలు సైతం నియోజకవర్గంలోని ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటారు. వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాను ఒక సైనికు డు. కార్యకర్తలా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారు. తన కుటుంబం గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉంటూ తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి " ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా పనిచేసిన, ఆయన మరణ అనంతరం అన్న శ్రీధర్ బాబు గత 25 స సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాల్లో ణిస్తూ ప్రభుత్వంలో ముఖ్య పాత్ర పోషిస్తూ రాష్ట్ర మంత్రి గా కొనసాగుతున్న... ఎ లాంటి గర్వం, అహంకారం. లేకుండా ఒక సామాన్య కార్యకర్తల, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోతూ మ హిళలకు అన్నల, తమ్ముడిలా, ఒక కొడుకు లా... సామాన్యుడిలా కాంగ్రెస్ పార్టీ బలో

పేతం కోసం పనిచేస్తూ.. మంథని నియోజక వర్గంలో అన్న శ్రీధర్ బాబు గెలుపులో లక్ష్మ ణునిలా.... భాగమై కష్టపడ్డ తమ్ముడే దుద్దిళ్ల శ్రీను బాబు... శ్రీను బాబు సేవలను స్వ యంగా గుర్తించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అభిష్టానం తెలంగాలు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల అన్నకు తమ్ముడిగా శ్రీను బాబు కు గుర్తింపు అభించింది.

పదవులు ముఖ్యం కాదు.. ప్రజాసేవలో మా కుటుంబంపనిచేస్తుంది: పీసీసీ ప్రధాన కార్యదర్శిదుద్దిల్ల శ్రీను బాబు

తమకు పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవలోనే తమ కుటుంబం పనిచేస్తుందని టీ. పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. తమకు పదవులు కొత్త కాదని, తమ కుటుం గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవలోనే ఉందని, ఇక కూడా ఉంటుం దని, మంథని నియోజక వర్గ ప్రజల ఆర్వాణాలు తమ కుటుంబానికి శ్రీరామరక్ష అని శ్రీనుబాబు అన్నారు.

# మస్క్‌కు పుతిన్ పిలుపు

మాస్కో, జూన్ 11,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు గత కొంతకాలంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. మే నెలలో రిపబ్లికన్ పార్టీ ప్రవేశపెట్టిన ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడం ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారింది. ఇరువురూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ట్రంప్ సన్నిహితుడు, గతంలో శ్వేతసౌధం సలహాదారుడిగా పనిచేసిన స్టీవ్ బెనాన్, మస్క్‌ను 'అక్రమ వలసదారు'గా అభివర్ణించి, అతన్ని దేశం నుంచి బహిష్కరించాలని, అలాగే స్పేస్ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలు మస్క్‌పై రాజకీయ ఒత్తిడిని మరింత పెంచాయి.ఈ వివాదం నడుస్తున్న తరుణంలో రష్యా నుంచి మస్క్‌కు ఊహించని ఆఫర్ వచ్చింది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఆశ్రయం కల్పించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా ఆశ్రయం కల్పించిన విధంగానే మస్క్‌కు కూడా అవకాశం ఇవ్వవచ్చని ఆయన సూచించారు. అయితే, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదని, అతను తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకెళ్తున్నాడని నోవికోవ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదన మస్క్ రాజకీయ భవిష్యత్తుపై అంతర్జాతీయ చర్చను రేకెత్తించింది.ట్రంప్‌తో విభేదాల నేపథ్యంలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్నట్లు సూచనలు ఇచ్చారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో తన ఫాలోవర్లను ఉద్దేశించి, 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించే కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు ఇది సరైన సమయమా అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయ వ్యవస్థలో మస్క్ ప్రభావాన్ని మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, డెమోక్రట్లు తిరిగి అధికారంలోకి రావడాన్ని మస్క్ కోరుకోవడం లేదని దిమిత్రి నోవికోవ్ అభిప్రాయపడ్డారు, ఇది మస్క్ రాజకీయ ధోరణిని సూచిస్తుంది.ట్రంప్?మస్క్ వివాదంపై రష్యా క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ జోక్యం చేసుకోవడానికి నిరాకరించారు. ఈ సమస్యను అమెరికా అంతర్గత వ్యవహారంగా పేర్కొంటూ, దీనిని ట్రంప్ స్వయంగా పరిష్కరించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా ఈ విషయంలో తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నప్పటికీ, మస్క్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించే ప్రతిపాదన అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.ఎలాన్ మస్క్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం ప్రతిపాదించడం ఒక వైపు ఆశ్చర్యకరమైన పరిణామం కాగా, మరోవైపు ట్రంప్‌తో అతని విభేదాల కారణంగా ఆశ్రయం కల్పించడం రాజకీయ ఒత్తిడి వల్లనే జరిగినట్లు తెలుస్తోంది. మస్క్ రాజకీయ ఆలోచనలు, కొత్త పార్టీ ఏర్పాటు గురించిన ప్రస్తావన అతని రాజకీయ ఆసక్తిని సూచిస్తున్నాయి. అయితే, రష్యా ప్రతిపాదనను మస్క్ స్వీకరించే అవకాశం తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఆఫర్ అతని అంతర్జాతీయ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ఈ ఘటనలు మస్క్ రాజకీయ, వ్యాపార జీవితంలో కీలకమైన మలుపును సూచిస్తున్నాయి, అలాగే అమెరికా రాజకీయ వ్యవస్థలో అతని పాత్రను మరింత బలపరుస్తున్నాయి.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్..

## ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!


హైదరాబాద్, జూన్ 11

జేఎన్టీయూలో బీబీఏ చదవాలనుకుంటున్న విద్యార్థులకు వర్శిటీ షాక్ ఇచ్చింది. జేఎన్‌టీయూ వర్సిటీ కోర్సుల్లోంచి బీబీఏ కోర్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్లు లేని కారణంగా బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (బీబీఏ) కోర్సును రద్దు చేస్తున్నట్టు వర్శిటీ యాజమాన్యం ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తీసివేయాలని ఉన్నత విద్యా మండలిని జేఎన్టీయూ కోరింది.దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ల, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ 'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్‌లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.

# ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు

హైదరాబాద్, జూన్ 11, (

ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది.ఇటీవల హైదరాబాదులో హైడ్రా కు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి



ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు.ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.." వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్లు మా కాలనీలలో నిల్వ ఉంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని" ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ప్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలిగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

# భారీ బహిరంగసభకు సిద్ధం...

విజయవాడ, జూన్ 11

సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ సభను నిర్వహించేందుకు ఉవ్విళ్లూరుతోంది కూటమి సర్కార్. గత అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించి సంవత్సరం పూర్తవుతుండటంతో.. ఎంతో వినూత్నంగా సభను ప్లాన్ చేస్తోంది. సాధారణ వార్షికోత్సవ సభలా నేతల ప్రసంగాలకే పరిమితం కాకుండా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ వేడుకగా ఓ పెద్దపండుగలా మలచాలని ఏపీ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే వివిధ శాఖల కింద రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక గ్రామం, నియోజకవర్గం కాకుండా, మొత్తం రాష్ట్రానికే అభివృద్ధి సంకేతాలు ప్రసరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం కార్యాలయం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.ప్రజల చైతన్యం, పాలకుల నిబద్ధత, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయంలాంటి అంశాలు జూన్ 12నాటి వేడుకను ప్రత్యేకంగా నిలుపనున్నాయని భావిస్తున్నారు కూటమి ప్రభుత్వ పెద్దలు. అంతేకాదు.. సంవత్సరకాలంలో ఏం చేశారో ప్రజలకు చెప్పనున్నారు. ఏడాది పాలనలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం.. దాదాపు 8.5 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనను ఏపీ సర్కారు తన సామర్థ్యంగా ప్రదర్శించాలని యోచిస్తోంది. పాలన అంటే అభివృద్ధి అని ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నంగా ఈ సంబరాలు ఉండబోతున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఇక సభావేదికపై సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించనున్నారు. ఈ మేరకు కూటమి ఎమ్మెల్యేలతో చంద్రబాబు ఇప్పటికే సమావేశం నిర్వహించారు. అలాగే.. రాబోవు నాలుగేళ్లలో ఎలాంటి కార్యక్రమాలు చేయబోతున్నారు..! ప్రణాళికలు ఏంటి, నాలుగేళ్ల పాలన ఏ విధంగా కొనసాగనుంది అనే దానిపై చంద్రబాబు ఓ క్లారిటీ ఇవ్వనున్నారు.స్వర్ణాంధ్ర-2047 అంటూ ఇప్పటికే ఓ యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. 175 నియోజకవర్గాల్లోనూ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను ప్రారంభించింది. అంతేకాదు.. ఓ టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేసి, అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతోంది. ఆ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ వేడుకలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. మొత్తంగా.. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం తెలిసేలా సభను నిర్వహించి విజయవంతం చేయాలని భావిస్తోంది

# ఒక్క విద్యార్థిని పాఠశాలను కాపాడింది

ఖమ్మం

గత ఏడాది ప్రభుత్వ పాఠశాల మూతపడకుండా కాపాడిన నాలుగో తరగతి విద్యార్థిని నేడు అదే పాఠశాలకు ప్రచారకర్తగా మారింది. ఖమ్మం జిల్లా వైరా మండలం నారపునేనిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో నందిగామ కీర్తన ఒక్కరే నాలుగో తరగతి విద్యను కొనసాగించింది ఒక్కవిద్యార్థి ఉన్నా పాఠశాలను నడిపించాలనే ప్రభుత్వ ఆదేశాలతో ఉపాధ్యాయురాలు ఉమాపావని బాలికకు ఏడాది పాటు బోధించడంతో పాటు మధ్యాహ్న భోజనం సమకూర్చారు. ఈ ఏడాది ఇక్కడ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ ముజమ్మిలాఖాన్, అదనపు కలెక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలలో ప్రత్యేకంగా మౌలిక వసతులు ఏర్పాటు చేశారు అందులో భాగంగా పాఠశాల కొనసాగేందుకు కారణమైన కీర్తన చిత్రాన్ని బడి గోడపై ఇటీవల వేయించారు. సుమారు 5 లక్షల రూపాయలతో విద్యుత్తు ఫెన్సింగ్తో పాటు మరుగుదొడ్లు, నీటి వసతిని కల్పించి బడిని ఆధునికీకరించారు కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆ పనులను పరిశీలించి కీర్తనతో ప్రత్యేకంగా మాట్లాడారు నీకు స్నేహితులు కావాలిగా ఇక్కడ మంచి చదువు చెబుతున్నారని చెప్పి వారిని తీసుకురా వాలి' అని ఆమెకు సూచించారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆటోను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మరో ఉపాధ్యాయుడు రాంబాబును ఈ పాఠశాలకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ గ్రామంలో 50 మంది విద్యార్థులు ఉండగా వారంతా ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారని, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ఇప్పటివరకు 12 మంది స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు అంగీక రించారని అధికారులు కలెక్టర్కు తెలిపారు మొత్తం 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు

# ప్రజలకు న్యాయం చేస్తేనే గుర్తింపు

హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనే లక్ష్యంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ నాల్గవ ప్లీనరీ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ లక్ష కోట్లను మింగి ప్రజలపై కోట్ల భారం వేశారు. అప్పు మిగిలింది ప్రాజెక్టు కూలింది కేసీఆర్ మాటలు మాట్లాడడం సరికాదు. ప్రభుత్వం అన్యాయం చేసిన వారిపై శిక్షను వేయడం సరైంది. ప్రజలకు న్యాయం చేస్తేనే గుర్తింపు వస్తుంది. అందుకే తెలంగాణ జనసమితి పార్టీని పెట్టడం జరిగిందని అన్నారు. గెలుపుకోసం ప్రజల మనస్సు ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో సీఎం.కు చెప్పిన పనులను చేస్తున్నారు. ప్రజల కొరకై పార్టీని వారి సమస్యలు ప్రభుత్వానికి విన్నవించి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ప్రకటించి వారికి ధన్యవాదాలు తెలిపారు.

==============================చీచీచీ

# రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం

మెదక్, జూన్ 11

నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్ధిదారులకు సాయం అందించాల్సి ఉండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది. జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ-1లో రూ.50 వేలు, కేటగిరీ-2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్ధిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

# హైడ్రా చేతుల్లోకి గ్రేటర్... మాన్ సూన్ పనులు అప్పగింత

హైదరాబాద్, జూన్ 11,

జీహెచ్ ఎంసీ నుంచి మరిన్ని అధికారాలు హైడ్రా అధీనంలోకి వెళ్లాయి. లేటెస్ట్‌గా మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను జీహెచ్ ఎంసీ నుంచి బదిలీ చేసి హైడ్రా పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి వానాకాల విపత్తు నిర్వహణ పనులను కూడా చేపడుతోంది హైడ్రా. ఇటీవల జీహెచ్ ఎంసీ రూ.11 కోట్లతో మాన్‌సూన్ ఎమర్జెన్సీ, ఇన్‌స్టంట్ రిపేర్స్ టీమ్ టెండర్లలో గోల్‌మాల్ వ్యవహారం పెద్ద దుమారం లేపింది. ఈ ఇష్యూపై ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంతో ఈ అంశంపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. టెండర్ల అవకతవలకు ఇష్యూకు చెక్ పెట్టేలా నుంచి బదిలీ చేస్తూ హైడ్రాకు మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను అప్పగించింది రేవంత్ సర్కార్. వర్షాకాలంలో గ్రేటర్ డిస్కం, జీహెచ్ ఎంసీ , పోలీస్, జలమండలి, హైడ్రా శాఖలు అత్యంత కీలకం. అయితే ఇప్పటికే వర్షాలు పడుతుండటంతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ సరిగా లేక లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. వాస్తవానికి ప్రతి ఏటా మే చివరి వారం నాటికల్లా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ అమలుకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి. ఏరియాల వారీగా 140 బృందాలు, ప్రత్యేక వాహనాలు, స్టాటిక్ లేబర్స్, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే టెండర్లు పిలవాల్సిన అధికారులు ఆలస్యం చేశారు. లేటెస్ట్‌గా మాన్‌సూన్ బాధ్యతలను హైడ్రాకు అప్పగించడం, టెండర్ ద్వారా ఈ పనులు చేపట్టడంతో, తక్కువ సమయంలో ఇతర శాఖల సమన్వయం ఎంతవరకు సాధ్యమవుతుందో హైడ్రాకు సవాల్‌గా మారిందన్న చర్చ జరుగుతున్నది. జీహెచ్ ఎంసీ లోని ఒక కార్పొరేటర్ వార్డ్ పరిధిలో ఉండే వర్షాకాలం ఎమర్జెన్సీ టీమును వర్క్ ఇన్స్పెక్టర్ నుంచి మొదలు పెడితే జోనల్ కమిషనర్ వరకు ఆరుగురు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుంటారు. క్షేత్రస్థాయిలో ఉండే వర్క్ ఇన్స్పెక్టర్, ఏఈ, డీఈ, ఈఈ వంటి అధికారులందరూ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో పనిచేస్తారు. ఇప్పుడు హైడ్రాకు ఇంతస్థాయిలో వార్డు, సర్కిల్, జోనల్ వారీగా సిబ్బంది లేరు. అక్రమ నిర్మాణాలు, చెరువులు, నాలాల కబ్జాల ఫిర్యాదులను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడానికే హైడ్రాకు ఉన్న సిబ్బంది సరిపోవటం లేదు. దీంతో మాన్‌సూన్ టీమ్‌ల నిర్వహణ కోసం బాధ్యత హైడ్రాదే అయినా..వాళ్లు కూడా జీహెచ్ ఎంసీ సపోర్ట్ తీసుకోవాల్సిందే. అయితే హైడ్రా ఆర్డర్స్‌ను జీహెచ్ ఎంసీ సిబ్బంది సరిగ్గా అమలు చేస్తే ఇబ్బంది ఉండదు. కోఆర్డినేషన్ మిస్ అయితే జనాలకు ఇబ్బందులు తప్పవు. మాన్ సూన్ సిబ్బంది హైడ్రా కమిషనర్ చెప్పినట్టు వినాలంటూ ఆదేశాలు వస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ షాడో బాస్‌గా వ్యవహరించే పరిస్థితిలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే స్వతంత్రంగా వ్యవహరించాల్సిన నెమ్మదిగా హైడ్రా చేతుల్లోకి వెళుతుందా అన్నా డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే జీహెచ్ ఎంసీ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ డీఆర్ ఎఫ్ హైడ్రా చేతుల్లోకి వెళ్లిపోయింది. సిబ్బంది అయితే ఇప్పటికీ జీహెచ్ ఎంసీ నుంచి జీతాలు తీసుకుంటూ హైడ్రాలో పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో వర్షం దంచికొడితే కాలనీలు, బస్తీలు నీటిలో మునిగిపోతున్నాయి. గంటల తరబడి వరద రోడ్లపై పారుతుంది. ఇలాంటి సందర్భాల్లో హైడ్రా, జీహెచ్ ఎంసీ ఏ విధంగా కోఆర్డినేట్ చేసుకుంటాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో హైడ్రా కమిషనర్ నేరుగాజీహెచ్ ఎంసీ అధికారులందరికీ బాస్‌గా వ్యవహరిస్తే తప్ప పనుల్లో వేగం పెరగదు. జీహెచ్ ఎంసీ కమిషనర్, జోనల్ కమిషన్, డిప్యూటీ కమిషన్ ఉండగా అదేలా సాధ్య పడుతుందనేదే డిస్కషన్ పాయింట్. ప్రభుత్వం ఆదేశిస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ ఇంకో బాస్‌గా ఉండటం పక్కా. మాన్సూన్ ఎమర్జెన్సీ వాహనాల టెండర్ ప్రక్రియలోజీహెచ్ ఎంసీ అధికారుల కక్కుర్తే హైడ్రా సూపర్ పవర్‌గా మారేందుకు కారణమైందనే టాక్ నడుస్తోంది . అయితే బల్దియాకు చెందిన ఒక్కొక్క అంశాన్ని హైడ్రాకు కట్టబెడుతూ..ఓఆర్ఆర్ వరకు ఉన్న లోకల్ బాడీలన్నీ హైడ్రా సూపర్ పవర్ కిందకు తీసుకెళుతుందా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# దందా చేస్తూ దొరికిన ఎమ్మెల్యే

వరంగల్ జూన్ 11

నేటి కాలంలో ఏ విషయమైనా సరే వెంటనే బయటికి వస్తోంది. ముఖ్యంగా ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రతి విషయం క్షణంలోనే బయటికి తెలుస్తోంది.. అలాంటి విషయమే ఇది కూడా. కాకపోతే ఇప్పుడు అధికారానికి దూరంగా ఉన్న భారత రాష్ట్ర సమితి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్ లో ఈ వీడియో కనిపిస్తోంది.. ఇంతకీ ఆ వీడియోలో ఉన్న వ్యక్తి ఎవరు? ఆయన చేసిన వ్యవహారం ఏంటి?అధికారానికి దూరం కావడం.. పార్లమెంటు ఎన్నికల్లో సున్నాకు పరిమితం కావడంతో భారత రాష్ట్ర సమితి.. మళ్లీ తెలంగాణలో అధికారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో మరింత బలోపేతం అవ్వడానికి విపరీతంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ట్విట్టర్లో రకరకాల హ్యాండిల్స్ ను ఏర్పాటు చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన చిన్న లోపాన్ని సైతం భూతద్దంలో పెట్టి చూపిస్తోంది. అంతేకాదు 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలన కాలంలో తెలంగాణ ఇలా ఉండేదా అంటూ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేస్తోంది. ఇక ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా గట్టిగానే బదులిస్తోంది. మొత్తంగా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్ మధ్య యుద్ధం జోరుగానే సాగుతోంది..ఇక తాజాగా భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఒక సోషల్ మీడియా హ్యాండిల్ లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక ఎమ్మెల్యే వీడియో పోస్ట్ అయింది.. ఆ వీడియోలో ఏం ప్రస్తావించారంటే.." కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల వసూళ్ల దందా.. లిక్కర్ సిండికేట్ నిర్వాహకుల నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మామూళ్ల వసూలు.. వైన్స్ యజమానులతో ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్న మందుల సామెల్. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టాను. రికవరీ కావాల్సిందే. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో? లేదో? తెలియదు. రోజుకు లక్ష ఖర్చు వస్తుంది. డీజిల్ కు కూడా డబ్బులు లేవు. ప్రభుత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు. మీరు ఇచ్చే మామూలు నాకు టీ ఖర్చులకు కూడా సరిపోవు. నా మాట వినని వాని సంగతి చూస్తా" అంటూ సామెల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారని ఆ ట్విట్టర్ హ్యాండిల్ లో ప్రస్తావించారు..ఇక ఈ వీడియో పోస్ట్ చేసిన తర్వాత గులాబీ పార్టీ అనుకూల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తుండగా? కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు.." మీరు అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఇలా చేయలేదా.. అడ్డగోలుగా దోచుకోలేదా.. అసలు ఇలాంటి వ్యవహారాలు మొదలైందే మీతోనే కదా.. మీ పరిపాలన కాలంలో వైన్ షాప్ నిర్వాహకులతో అడ్డగోలుగా వ్యవహరించలేదా.. ఇష్టానుసారంగా దండుకోలేదా.. లంచాలు వసూలు చేసి నరకం చూపించలేదా.. ఇవాళ మీరేదో శుద్ధ పూసలు అయినట్టు చెబుతున్నారు అంటూ" కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

ఈ వీడియో సోషల్ మీడియాలో పెను దుమారాన్ని రేపుతోంది? కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా అవినీతి చేస్తున్నారంటూ సోషల్ మీడియా నెటిజన్లు మండిపడుతున్నారు. మరికొందరైతే ఇలాంటి వాళ్లకు అధికారం ఇచ్చి తెలంగాణ ప్రజలు తప్పు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే ఎన్నికల్లో పెట్టిన ఖర్చు రికవరీ చేసుకోకపోతే ఎలా అంటూ ఇంకొందరు పేర్కొంటున్నారు.. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? తుంగతుర్తి ఎమ్మెల్యే ఎలాంటి సమాధానం చెబుతారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.

# ఎవరికి ఏ శాఖ... ఏంటో....

హైదరాబాద్, జూన్ 11, (

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో శాఖల కేటాయింపు చర్చనీయాంశంగా మారింది. మంత్రుల శాఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు హస్తినలో మకాం వేసి పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు సందర్భంగా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అయిన సీఎం రేవంత్..కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు పాత మంత్రుల శాఖల పనితీరుపై కూడా అధిష్టానంతో చర్చించారట. ఏడాదిన్నర క్రితం మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రుల్లో కొందరి పనితీరు సరిగ్గా లేదనే చర్చ జరిగిందట. సిట్టింగ్ మంత్రుల పనితీరు, అవినీతి ఆరోపణలపై ఆరా తీసిన రాహుల్ గాంధీ.. శాఖల మార్పులు, చేర్పులపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. నేరుగా రాహుల్ గాంధీ మంత్రుల ప్రోగ్రెస్ రిపోర్ట్, వాళ్ల మీద వచ్చిన అలిగేషన్స్ మీద ఫోకస్ పెట్టడంతో శాఖల పునః ప్రక్షాళన ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరికొందరు మంత్రులకు రెండు, మూడు కీలకమైన శాఖలు కూడా ఉన్నాయి. వీటి విషయంలో సమీక్ష చేయాలని నిర్ణయించారట. ఇక సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర కూడా కొన్ని కీలక శాఖలున్నాయి. ముఖ్యమంత్రి దగ్గర హోంశాఖ, మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గనులశాఖ, స్పోర్ట్స్, యువజన సర్వీసులు, కార్మికశాఖ, న్యాయశాఖ, పశుసంవర్ధకశాఖలు ఉన్నాయి. వీటిలో విద్యాశాఖ విషయంలో సీఎం గతంలోనే క్లారిటీ ఇచ్చారు. విద్యాశాఖను పూర్తిగా తన దగ్గరే పెట్టుకొని ప్రక్షాళన చేస్తానని స్పష్టం చేశారు. ఇక మూసీ ప్రక్షాళన, ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వంటి వాటినీ తానే పర్యవేక్షించాలని కూడా సీఎం అనుకుంటున్నారట. ఈ నేపథ్యంలో తన దగ్గరున్న మున్సిపల్ శాఖను కూడా సీఎం ఎవరికి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ఇక మిగతా శాఖలను కొత్త మంత్రులకు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే పాత మంత్రుల దగ్గరున్న శాఖల్లో కూడా కోత విధించి కొత్త వారికి ఇస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో మంత్రులు శాఖల మార్పులు పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. సీయంతో పాటు డిప్యూటీ సీయం భట్టి, కీలక శాఖలు పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోధర రాజనర్సింహల శాఖలు కూడా మారనున్నాయనే టాక్ నడుస్తోంది. అటు రెండు శాఖలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి శాఖల్లోనూ మార్పులు తప్పవని తెలుస్తోంది.

మొత్తానికి మంత్రుల శాఖల కేటాయింపు తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది. పాత మంత్రుల శాఖల్లో ఎవరెరికి కోతలు పడుతాయనేది.. కొత్త వారికి కేటాయించే శాఖలు ఏమిటనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. అయితే సీయం రేవంత్ తో రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ లు శాఖల్లో మార్పులు చేర్పులపై కీలక చర్చలు జరిపిన తర్వాత? మంత్రి ఉత్తమ్ ను ఢిల్లీకి అధిష్టానం పిలవడం ఆసక్తిరేపుతోంది. ఒకరిద్దరు మంత్రుల శాఖలు మినహా దాదాపు అందరి శాఖల్లోనూ మార్పులు తప్పకపోవచ్చని తెలుస్తోంది.

# తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

రామగుండం:స్థానిక ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయంలోతెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం ఎంతో సంతోషం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రివర్యుల కుండా సురేఖ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శైలజ రామన్, ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు చేసే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలకు ఆనంద పడుతూ వారికి క్షీరాభిషేకం చేయడం జరిగింది రాష్ట్రంలోని 6500 మంది అర్చకులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాగుండాలని వారి గోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు చేయడం జరుగుతోంది రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వము బావుండాలని అర్చక లోకం కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు. నిట్టూరి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు కాండూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, ఆచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ,వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు పాల్గొన్నారు.

# అది సాక్షి కార్యాలయం కాదు.. ఫర్నిచర్ గోడౌన్

ఏలూరు

ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఏలూరులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనకు సాక్షి మీడియాకు సంబంధం లేదు. ఇది ఒక ఫర్నిచర్ షాప్ గోడౌనని అన్నారు. ఈ ప్రమాద ఘటనలో దగ్ధం అయిన ఫర్నిచర్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. పోలీసులు మంటలు ఆర్పుతూ ఉన్న సమయం తర్వాత అక్కడికి దెందులూరు మహిళలు నిరసన కార్యక్రమంలో భాగంగా ర్యాలీగా అక్కడికి చేరుకున్నారు - ఘటన సమయంలో ఉన్న వీడియోలలో ఇది స్పష్టంగా రికార్డ్ అయిందని అన్నారు.

అసలు జరిగిన ప్రమాద ఘటనకు సాక్షి కి ఎలాంటి సంబంధం లేదు. అలాగే మంటలు ఏర్పడే సమయానికి ర్యాలీ కనీసం 200 మీటర్లు దూరంలోనే ఉంది. ఏలూరులో సాక్షి కార్యాలయంపై దాడి అని, సాక్షి ఫర్నిచర్ దగ్ధం అని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు అవాస్తవం - ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే వాళ్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు

# 21 ట్రాన్స్ ఫారాలు ధ్వంసం: కాపర్ వైర్లు చోరి

ఖమ్మం

నాగులవంచ సబ్- స్టేషన్ పరిధిలో గత ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 21 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫారాలు ధ్వంసం చేసి కాపర్ వైర్లు చోరి చేశారు. ఈ దొంగతనాలపై విద్యుత్ అధికారులు, రైతులు చింతకాని పోలీసు స్టేషనులో వేర్వేరు గా పిర్యాదులు చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే దొంగతనాలు ఇలా ఉంటే మున్ముందు దొంగతనాలు ఎలా ఉంటాయోనన్న రైతులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా దొంగల్ని పట్టుకోవడంలో పోలీసులు నిమ్మకు నిరేత్తనట్లు వ్యరించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

# పొలం దున్నిన మంత్రి నిమ్మల

కర్నూలు,కల్లూరు మండలం తడకనపల్లె గ్రామ శివారులో ఏరువాక పౌర్ణమి దినోత్సవం సందర్భంగా జగన్నాథం అనే రైతు పొలంలో ఉల్లి విత్తనం వేస్తున్న సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అరక పట్టి పొలం దున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి బీ కేటగిరి సీట్లు

హైదరాబాద్, జూన్ 11,

తెలంగాణలో ఇంటర్ పూర్తి చేసి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి గుడ్ న్యూస్ చెప్పింది. జులై మొదటి వారంలో ఎప్ సెట్/ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు హైయర్ ఎడ్యూకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఏఐసీటీయూ సూచనల మేరకు ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం కావాల్సి ఉన్నందున జులైలో కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. జేఈఈ కౌన్సిలింగ్ కాకుండా రాష్ట్రంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రారంభించలేమని తెలిపారు. ఇంజినీరింగ్ చదవాలనుకునే విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకంటున్నట్లు ఉన్నత విద్య మండలి చెప్పింది. టెలికాల్ సౌకర్యం ఎర్పాటు చేసి విద్యార్థుల అనుమానాలు నివృత్తి చేయనున్నట్లు చైర్మన వెల్లడించారు. అంతేకాకుండా రెండురోజుల పాటు మాక్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించి ఎక్కడా విద్యార్థులకు వారి ర్యాంకుల ఆధారంగా సీటు దొరికే అవకాశం ఉందో అవగాహన కల్పిస్తామన్నారు. ఎప్ సెట్ రిజల్ట్స్ వచ్చినప్పటి నుంచే పలువురు విద్యార్థులు ఇంజినీరింగ్ సీట్ల కోసం ప్రైవేటు కాలేజీలకు క్యూ కట్టారు. బీ-కేటగిరి సీట్ల భర్తీ ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదని.. ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇచ్చే వరకు కూడా బీ-కేటగిరీ సీట్ల తీసుకొవద్దని పేరెంట్స్, స్టూడెంట్స్ కు హైయర్ ఎడ్యూకేషన్ సూచించింది. కానీ కొంతమంది సీట్లు దొరకవని లక్షలు పోసీ ముందే బుక్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చినా అథెంటిక్ ఇన్ఫర్మేషన్ కాకపోవడంతో చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. బీ-కేటగిరీ సీట్లపై ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడాల్సి ఉందని చైర్మన్ బాలకిష్టా రెడ్డి చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇన్ స్టిట్యూషన్స్ కు నోటీసులు; ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఇన్ స్టిట్యూట్ లు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి తెలిపారు. ఫిర్యాదులు వచ్చిన నాలుగు విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసి జూన్ 13 నాటికి వివరణ ఇవ్వాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఆ 4 ఇన్స్టిట్యూషన్స్ ల అనుమతులు, తరగతుల నిర్వహణ అర్హతపై వివరణ అడిగారు. డీమ్డ్ వర్శిటీలతో టైఅప్ అయ్యి ఇంజనీరింగ్ కోర్స్ లు అందిస్తామని విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు అందాయని.. సరైన వివరణ ఇవ్వకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు.

# పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి అంగన్వాడీలో చేర్పించండి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జూన్ 11

పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.

# ప్రతి బుధవారం అయ్యప్ప దేవాలయంలో బీదవారికి అన్నదాన కార్యక్రమం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 11: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి బుధవారం అయ్యప్ప దేవాలయంలో బీదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిస్తారు.అదే విధంగా 11వ తారీఖు బుధవారం జరిగిన అన్నదానం కార్యక్రమానికి అన్నదాత ముత్యపు యశ్న ముత్యపు సిద్దయ్య మనమరాలు ఆయాచితం శివప్రసాద శర్మ శ్రీలత,వారికి వారి కుటుంబానికి ఆలయం కమిటీ తరపున స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్, పబ్బ వేణు, నక్క శ్రీనివాస్, ప్రేమ్ కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

# తల తాకట్టు పెట్టైనా అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 11 (భారత శక్తి) : ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యమని తల తాకట్టు పెట్టైన గత పాలకులు చేసిన అప్పులు తీర్చుతూనే, సంక్షేమ ఫలాలనుఅందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.










బుధవారం ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.అనంతరం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంచర్ల ఎం. ఆర్. ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ : రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ కు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో విడతల వారీగా ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, మొదటి దశలో ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెంద వద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఉచితంగా ఇసుక కోసం కూపన్లను అందజేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అటవీ శాఖ అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని పనుల పురోగతిని బట్టి ప్రతి సోమవారం చెక్కులను అందించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తమకు అండగా ఉండాలని కోరారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ: మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి నీడని అందించడంతో పాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా 30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు.

జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ: మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు.

720 ఇందిరమ్మ గృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని, వాటిలో 613 గృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని, 400 గృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని , వాటిలో 300 గృహాలకు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు. చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ గృహాల విషయంలో జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేయడం జరుగుతుందని ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను పాటిస్తూ లబ్ధిదారుల విషయంలో అర్హతల మేరకే ఎంపిక చేశామని చెప్పారు. లబ్ధిదారులకు కేవలం మూడు లేదా నాలుగు నెలల లోపే గృహ నిర్మాణం పూర్తవుతుందని, ఐదు లక్షల రూపాయల లోపు గృహ నిర్మాణం ఏ విధంగా చేయాలి అనే అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 11: కొండాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ బుర్ర సందీప్ గౌడ్, కొండాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బట్టు సాయిలు, కొండాపూర్ గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్, కంచు మహల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇగ్గడి అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బట్టు సంతోష్, దయ్యాల గంగారాం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి మదన్ మోహన్ ఎమ్మెల్యే అయిన 18 నెలలో చేసి చుపియడం జరిగిందని తెలిపారు. 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది.

ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్య ను తీర్చారు. ముఖ్యంగా లింగంపేట మండలంలో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ తీసుకుని వచ్చి రైతుల భూ సమస్యలు తీరుస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు కుడా మదన్ మోహన్ కృషితో ముందుకు సాగుతున్నాయి. ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని వారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# యోగాపై విస్తృత ప్రచారం ఐ ఎమ్ పి సి సి బాధ్యత : ఎ డి జి రాజిందర్ చౌదరి



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 11:అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐ డి వై -2025) లో భాగంగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పి ఐ బి) ఆధ్వర్యంలో విజయవాడలోని సి జి ఒ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన, ప్రచార కార్యక్రమం జరిగింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి బి సి ) మరియు ప్రాంతీయ జాతీయ గణాంకాల కార్యాలయం సహకారంతో జరిగిన యోగా ప్రచార కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పి ఐ బి ఎ డి జి రాజిందర్ చౌదరి మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా సాధన మానసిక ప్రశాంతత మరియు ఆత్మస్థైర్యం పెంచడంలో దోహదం చేస్తుందని అన్నారు. అంతకుముందు యోగా ప్రచార కార్యక్రమానికి ముందు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు మరియు విభాగాలతో కూడిన ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ (ఐ ఎమ్ పి సి సి) సమావేశానికి ఎ డి జి రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలు యోగా సంగం పోర్టల్‌ను ఉపయోగించి అంతర్జాతీయ యోగా దినోత్సవానికి నమోదు చేసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈనెల 13వ తేదీన ఉదయం 6.30 గంటలకు ఆల్ ఇండియా రేడియో (ఎ ఐ ఆర్ ) కార్యాలయ సముదాయంలో కూడా యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు వారి వారి సోషల్ మీడియా మాధ్యమాలు , ప్రజా సంబంధాల విభాగాల ద్వారా ఐడివై -2025 కార్యకలాపాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు .పి ఐ బి , సి బి సి, దూర దర్శన్ (డిడి ), ఆల్ ఇండియా రేడియో (ఎ ఐ ఆర్ ) రైల్వే, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కె వి ఐ సి), %డ% బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బి ఐ ఎస్) మొదలైన ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు ఐ ఎమ్ పి సి సి సమావేశం మరియు యోగా కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

## ఓకేనావ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో బెల్ట్ ల గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ వీరప్రసాద్.



వేములవాడ, జూన్ 11(భారత శక్తి) : కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పట్టణ సీఐ వీరప్రసాద్ అన్నారు. బుధవారం మహదేవ్ ఫంక్షన్ హాల్ లో ఓకినవా సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్ సమ్మర్ క్యాంప్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు రకాల బెల్ట్స్ సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ పట్టణ సిఐ బి.వీరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కరాటేలో శిక్షణ పొందడం వల్ల ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు.కరాటేకి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు గత 35 సంవత్సరాల నుండి రాజన్న జిల్లాలో విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయి,అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు మెడల్స్ అందిస్తున్నా మన్నాన్ సేవలు అభినందనీయమని కొనియాడి, మాస్టర్ మన్నాన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు మైలారం రాము మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థిని,విద్యార్థినీలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని,అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.అలాగే పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడా కోటలో రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో కరాటే కోచ్లు లోలోపు రాజు, కనికరపు రాజశేఖర్, అనుగుల వర్షిత్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసె సూర్య, జయచంద్ర పాల్గొన్నారు .

# మని న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 11:ఉచిత న్యూరో డయాబెటిక్ క్యాంపును వినియోగించుకోవాలని మనీ న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము అన్నారు. సంగారెడ్డి బైపాస్ ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా మనీ న్యూరో డయాబెటిక్ హాస్పిటల్ ను విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మంజీరా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ సాహితీ రాము ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ సేవలందిస్తున్నకు అభినందించారు.



# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -నమ్మకం ఉంచి పిల్లలను పంపాలి....

## -ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాలు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 11:కల్లూరు మండలంలో మూతబడిన మూడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వనుల కోసం 10 లక్షలు మంజూరు చేశాం,బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలో మూతపడిన పాఠశాలను జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు.ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని, దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని, దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయు లకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహరీ గోడ, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని, వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంత మంది విద్యార్థులు అంగన్వాడీ కి వస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని, అంగన్వాడీకి కావలసిన సౌకర్యాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, ఎంపీడీఓ., ఎం.ఈ.ఓ. పి. నివేదిత, సి.డి.పి.ఓ. సి.హెచ్. నిర్మలా జ్యోతి, సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ ఐ.వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి: అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 11: ఇంటర్ విద్యలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్ర శేఖర్ ఇంటర్ బోర్డు అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ కార్యాలయం లో ఇంటర్ విద్య అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, డ్రాప్ అవుట్స్ తగ్గించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నమోదును పెంచడానికి కార్యాచరణ చేయాలన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన పాఠశాల విద్యార్థుల సమాచారాన్ని డి ఐ ఈ ఒ అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కు చేరవేయాలని అన్నారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని సంగారెడ్డి పట్టణంలోని %ాజ, ూ, దీజ% హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జూనియర్ కళాశాలల సిబ్బందిద్వారా ప్రవేశాలను వేగవంతం చేయాలనీ పేర్కొన్నారు.బాల్య వివాహాల కారణంగా, పదకొండవ తరగతి నుండి పన్నెండో తరగతి వరకు చదువు మధ్యలో మానేయడం పెరుగుతోందనీ దాన్ని నిరోధించాలని అన్నారు. ప్రిన్సిపల్స్ డ్రాప్ అవుట్ సర్వే నిర్వహించి కారణాలను సమర్పించవలసిందిగా ఆదేశించారు.మౌలిక సదుపాయాలు అవసరమయ్యే కళాశాలలలో జహీరాబాద్, బుధేరా, కల్హేర్, నారాయణఖేడ్, కోహీర్, జోగిపేట్, హద్నూర్, పుల్కల్, న్యాల్కల్, పటాన్చెరు, సంగారెడ్డి(బాలుర), సదాశివపేటలలో త్వరిత గతిన మౌలిక సదుపాయాలు కల్పించాలని పిలుపునిచ్చారు.అక్షయ పాత్ర ఫౌండేషన్ నుండి %వీణవీ% పథకం ఖచ్చితంగా నమోదును మెరుగుపరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి గోవింద్ రావు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సంబందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూలు వద్దు.. అంగన్వాడీయే ముద్దు.!

## నేటి నుండి అంగన్వాడిలో బడిబాట.

## పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం.



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలి,జూన్ 11 (భారత శక్తి) : మహిళాబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో బుధవారం అమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం హాజరై ప్రైవేట్ స్కూల్స్ వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పండించడం వల్ల తల్లిదండ్రుల పై ఆర్థిక భారం పడటమే కానీ సక్రమమైన విద్య అందదని, తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి చిన్నారులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, మీ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం,పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు,అలాగే అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు, ఆట వస్తువులు,ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని తెలిపారు,అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు, త్రాగు నీరు, మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు.ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు.ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిడిపివో సౌందర్య,సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ నాలుగో తరగతి స్టాండింగ్ కౌన్సిల్ విస్తృత సమావేశం



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్11 :తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ మరియు కార్యదర్శి నాగరాజు అధ్వర్యంలో జవాబుదారీతనంతో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా సంగారెడ్డి జిల్లా జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) చైర్మన్ శ్రీ మొహమ్మద్ జావిద్ అలీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ దాస్య నాయక్ పాల్గొన్నారు.జేఏసీ చైర్మన్ జావిద్ అలీ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి స్థంభంలాంటివారని, వీరి కృషి లేకుండా ఎలాంటి పాలన ముందుకు సాగదని టీఎన్జీవో ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ విధానాలకు దగ్గరగా ఉండి ప్రజలకు సేవలందిస్తున్నామని అన్నారు. వీరి అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో సంఘ కార్యాలయం నిర్మించుటకు తన వంతు కృషి చేస్తానని అయన తెలిపారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్ మాట్లాడుతూ, నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సీపీఎస్ (కాన్ట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు, పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, నియామక ప్రక్రియలు, మరియు పెండింగ్ లో ఉన్న బిల్లుల క్లియరెన్స్ వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం, మంత్రి స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

ఈ సమావేశానికి విచ్చేసిన పలువురు నాలుగో తరగతి ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు వారు తమ స్థానిక స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో చర్చించి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఉద్యోగుల ఐక్యత, న్యాయపూర్వక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు భరోసా ఇచ్చారు. ఈ సమావేశం ఉద్యోగుల్లో నూతన ఆత్మవిశ్వాసం నింపిందని. అన్నారు. చివరగా సంఘ నాయకులు రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ బిన్ హసన్, కోశాదికారి ధనరాజ్ ,టి.ఎన్.జి.ఓ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ వెంకటరెడ్డి , కోశాధికారి శ్రీనివాస్ తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు ప్రమోద్, వెంకటేష్, యాదవ్ రెడ్డి మరియు నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈసారీ ఆలస్యమేనా?

-యాదాద్రి) : నైరుతి రుతుపవనాలు ముంచుకొస్తున్నా యి. జూన్‌లో భారీగా వర్షాలు కురిసే అవకా శం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈసారి వర్షాలు కురియగానే చెరువుల్లో చేపపిల్లల పంపిణీ చేపట్టాలని మత్స్యకారులు సన్నద్ధమవుతున్నారు. అయి తే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు చేపల పంపిణీపై ఎటువంటి కార్యాచరణ లేదు. కనీసం టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభించకపోవడంతో సాగునీటి వనరులను నమ్ముకున్న మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ ఆలస్యంకానుంది. దీంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి మత్స్యకారుల కు ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లలను పంపి ణీ చేస్తోంది. గతేడాది రాష్ట్రంలో ప్రభుత్వం మా రడంతో ఈ పథకాన్ని నూతనంగా ఏర్పాటైన సర్కారు కొనసాగిస్తుందా? లేదా అన్నది సందిగ్ధ త వ్యక్తం కాగా గతంలో మాదిరే 100 శాతం సబ్సిడీపై చేపపిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.అయితే నిర్ణయం తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఈసారి కూడా చేపల పంపిణీ ఆలస్యం కానుంది. సాధారణంగా మే నెలాఖరులోగా చేపపిల్లల పంపిణీ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి. కానీ ఇప్పటి వరకు ప్రభు త్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. జిల్లాలో మొత్తం 171మత్స్య పారిశ్రామిక సహకార సం ఘాలు, 15మహిళా మత్స్యపారిశ్రామిక సంఘా లు,ఒకటి మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో మొత్తం 10,345 మంది మత్స్యకారులు ఉన్నారు. వీరంతా చేపలు, రొయ్యలను విక్రయించి జీవనం సాగిస్తున్నారు. చేపపిల్లల పంపిణీలో ఇప్పటి వరకు ఏఒక్క ఏడాదిలోనూ సరైన సమయంలో పంపి ణీ చేయలేదు. ఈసారి ముందస్తుగా టెండర్లు పూర్తి చేస్తారని ఆశించినా, ఆ మేరకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడంలేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సరైన సమయంలో వదిలితేనే

ప్రభుత్వం పంపిణీ చేసే చేపపిల్లలను సరైన సమయంలో చెరువుల్లో వదిలితేనే మత్స్యకారుల కు ప్రయోజనం ఉంటుంది. ఆలస్యమైన పక్షంలో చేపల ఎదుగుదల ఉండదని మత్స్యకారులు అంటున్నారు. చేప, రొయ్య పిల్లలను జూన్, జూలై నెలల్లో చెరువుల్లో పంపిణీ చేసిన పక్షంలో ఆరు నెలల్లోగా రెండు నుంచి మూడు కిలోల వరకు ఎదుగుదల ఉంటుంది. ఈ చేపలకే మార్కెట్‌లో ధర కూడా ఉంటుంది. అయితే ఆలస్యంగా చేపలు పంపిణీతో చేపలు ఒకటిన్నర కిలోలు కూడా ఎదగడం లేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపపిల్లల పంపిణీపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

చేపపిల్లల పంపిణీపై నివేదిక కోరని సర్కార్

ప్రతీ ఏడాది ఉచితంగా చేపపిల్లల పంపిణీపై జిల్లాల వారీగా ప్రభుత్వం నివేదికలు కోరుతోంది. ఈ ఏడాది పంపిణీపై ఇప్పటి వరకు ఎలాంటి కసరత్తు చేయలేదు. జూన్‌లో టెండర్లు పూర్తయిన పక్షంలో చెరువుల్లో నీరు చేరగానే పిల్లలు పంపిణీ చేస్తే బాగుంటుందని మత్స్యకారులు కోరుతున్నారు. అయితే గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఆగస్టులో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వానాకాలంలోని వర్షాలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 17మండలాల్లోనూ ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. భారీవర్షాలు కురిసిన పక్షంలో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 803 చెరువులు ఉన్నాయి. జిల్లాయంత్రాంగం గుర్తించిన చెరువుల్లో ప్రతీ సంవత్సరం చేపపిల్లలను పంపిణీ చేస్తారు. గత ఏడాది జిల్లాలో దాదాపు 400 చెరువుల్లో చేపపిల్లలను వదిలేందుకు జిల్లా మత్స్యశాఖ చర్యలు తీసుకుంది. ఈసారి చెరువుల్లో చేరిన నీటి లభ్యత ఆధారంగా సీడ్‌ను పంపిణీ చేయనున్నారు.

చేపపిల్లల టెండర్లు పూర్తికాలేదు :రాజారాం, జిల్లా మత్స్యశాఖ అధికారి

ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యకారులకు ఉచితంగా చేపల పిల్లల పంపిణీపై ప్రక్రియను చేపడుతున్నాం. ఇప్పటివరకు సీడ్ పంపిణీపై టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. టెండర్లు పూర్తికాగానే జిల్లాలోని మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం. వానాకాలంలో చెరువుల్లో నీటి నిల్వ ఆధారంగా చేప పిల్లలను పంపిణీ చేయనున్నాం.

# అర్చక, ఉద్యోగులకు వరాల జల్లు

-నల్లగొండ) : రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగులకు, దూపదీప నైవేద్య అర్చకులకు వరాల జల్లు కురిపించింది. సుదీర్ఘకాలంగా సేవ లు అందిస్తున్న అర్చక, ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేసి పలు సంక్షేమ పథకాలను అమ లు చేయనుంది. గత ప్రభుత్వం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినప్పటికీ నిధులు సమకూర్చలేదు. అయితే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రకటించింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అర్చక సంక్షేమ నిధి ద్వారా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న 250మంది అర్చకులు, 500 మంది దూపదీప నైవేద్య అర్చకుల సంక్షేమ నిధితో లబ్ధి చేకూరనుంది.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో సుదీర్ఘకాలంగా తమ సంక్షేమం కోసం ఎదురుచూస్తున్న అర్చక ఉద్యోగులకు ఊరట కలిగిందని చెప్పవచ్చు. అర్చకులు, ఉద్యోగులపై ఆధారపడి న ఎంతో మంది కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయి.

అర్చక ఉద్యోగులు, డీడీఎన్ఎసలకు ప్రయోజనం ఇలా..

ప్రభుత్వం గ్రాట్యూటీ రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచింది. అదేవిధంగా అర్చకులు, ఉద్యోగులకు మరణాంతరం, రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ గ్రాంట్ రూపంలో 20 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.8లక్షల వరకు, 15 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.6లక్షలు, 10 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.4లక్షలు, 10 ఏళ్లు సర్వీస్ పూర్తికాక ముందే మరణిస్తే రూ.2లక్షల గ్రాట్యూటీ రూపంలో చెల్లించనున్నారు. డీడీఎన్ అర్చకుల కు మరణాంతరం గ్రాంట్ రూపంలో 20 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.4లక్షలు, 15ఏళ్లు అందించిన వారికి రూ.3లక్షలు, 10 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.2లక్షలు, 10 ఏళ్లు పూర్తికాక ముందే చనిపోతే రూ.లక్ష గ్రాంట్ చెల్లించనున్నారు. మెడికల్ బోర్డు సిఫార్సు చేసిన ప్రకారంగా రూ.2లక్షల వరకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ గ్రాంట్ ఇవ్వనున్నారు. డీడీఎన్ ఉద్యోగుల పిల్లల పెళ్లికి రూ.లక్ష116లు, రెగ్యూలర్ ఉద్యోగులకు రూ.2 లక్షలు రుణం ఇవ్వనున్నారు. ఉపనయనం గ్రాంట్ రూ.50వేలు, మరణాంతరం రూ.50వేలు, అంతిమ సంస్కారాలకు రూ.30వేలు చెల్లించనున్నారు. ఇంటి నిర్మాణానికి రెగ్యూలర్ ఉద్యోగులకు కన్సాలిడెంట్, డీడీఎన్ఎస అర్చకులకు రూ.50వేల గ్రాంట్, రెగ్యూలర్ ఉద్యోగులకు రుణం కింద రూ.10లక్షలు బ్యాంకు నుంచి పొందిన రుణం నుంచి వడ్డీ మొత్తం 10 ఏళ్ల వరకు ఏడబ్ల్యూఎఫటీ నుంచి చెల్లించనున్నారు. ఇంటి మరమ్మతు కోసం డీటీఎన్ అర్చకులకు రూ.30వేలు, రెగ్యూలర్ ఉద్యోగులకు రూ.4లక్షలు, గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీలకు ప్రతి విద్యా సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.35వేలు, డీడీఎన్ అర్చకులకు, రెగ్యూలర్ ఉద్యోగులకు రూ.5లక్షలు ఇవ్వనున్నారు. దివ్యాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సాయం కింద 5 నుంచి 10 ఏళ్లు సేవలు అందించిన వారికి రూ.లక్ష, 10 ఏళ్లకు పైనా సేవలందిస్తే రూ.2లక్షలు ఆర్థికసాయం అందించనున్నారు.ప్రభుత్వంఅర్చకుల సంక్షేమానికి కృషి : వాసుదేవశర్మ, డీడీఎన్ఎస రాష్ట్ర అధ్యక్షుడు.అర్చకులు సంక్షేమ ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు నుంచి రాష్ట్ర ప్రభుత్వం అర్చకుల కోసం సంక్షేమ పథకాలను అమలుచేయడం హర్షించదగ్గ విషయం.
ం

# యూపీఐ చెల్లింపులు రూ.3 వేలు దాటితే ఛార్జీలు యోచనలో కేంద్రం




యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కిరాణా దుకాణంలో చిన్న వస్తువుల్ని కొనుగోలు చేయాలన్నా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ తరహా పేమెంట్స్‌పై ఎటువంటి ఛార్జీలు లేవు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీల ను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఎన్‌డీటీవీ ప్రాఫిట్ తన కథనంలో వెల్లడించింది.

అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోంది. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో ఉంది. అంటే 2020 జనవరి నుంచి అమల్లో ఉన్న జీరో ఎండీఆర్ పాలసీకి స్వస్తి పలకాల్సి ఉంటుంది.

చిన్న మొత్తం యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు మినహాయింపు కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, అధిక విలువ గల లావాదేవీలపై త్వరలోనే మర్చంట్ రుసుము విధించనున్నారు. పెద్ద వ్యాపారులపై 0.3 శాతం ఎండీఆర్ విధించాలని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డులపై ఎండీఆర్ 0.9 శాతం నుంచి 2 శాతం వరకు ఉన్నాయి. రూపే కార్డులపై ప్రస్తుతానికి ఎండీఆర్ విధించే ప్రసక్తి లేదని సమాచారం. బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని సమాచారం.

యూజర్లపై ప్రభావం ఉంటుందా?

ఎండీఆర్ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావాదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.



# అత్యంత పేదలు 4.6 శాతమే

హైదరాబాద్ మనదేశంలో అత్యంత పేదరికం బాగా తగ్గినట్లు ఎస్‌బీఐ రీసెర్చ్ తాజా నివేదికలో మంగళవారం వెల్లడించింది. 2023లో దేశంలో అత్యంత పేదలు 6.35 శాతంగా ఉండగా, 2024లో 4.6 శాతానికి పరిమితమైనట్లు వివరించింది. ప్రపంచ బ్యాంకు కూడా ఇటీవల ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం 2023లో మనదేశంలో అత్యంత పేదలు 5.2 శాతం మంది ఉన్నారు. గతంలో అయితే రోజుకు 2 డాలర్ల ఆదాయానికి దిగువున ఉన్న వారిని నిరుపేదలుగా పరిగణించేవారు. తరవాత ఈ పరిమితిని రోజుకు 3 డాలర్ల (సుమారు రూ.257)కు ప్రపంచ బ్యాంకు సవరించింది. కొత్త నిర్వచనం ప్రకారం కూడా మనదేశంలో అత్యంత పేదల సంఖ్య బాగా తగ్గుతోంది.

వృద్ధి సాధనే లక్ష్యంగా చర్యలు

మనదేశ వృద్ధిరేటు జనవరి-మార్చిలో 7.4%, గత ఆర్థిక సంవత్సరం పూర్తికాలానికి 6.4 శాతంగా నమోదైంది. రిటెయిల్ ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించుకున్న 4 శాతానికి దగ్గరగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఆర్‌బీఐ తాజా సమీక్షలో కీలక వడ్డీరేట్లు తగ్గించింది. అధిక వృద్ధి సాధనకు ఇది తోడ్పడుతుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. ప్రధానంగా మూలధన సమీకరణకు ప్రాధాన్యం ఇచ్చినందున అధిక వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. దీంతో పాటు ప్రైవేటు వినియోగం పెరగాల్సి ఉందని వివరించింది.

దశాబ్దం క్రితం 27.1%

దశాబ్దకాలం క్రితం మనదేశంలో పేదలు ఎంతో అధికంగా 27.1 శాతం మంది ఉండేవారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే, మనదేశం ఆర్థికంగా కొన్ని విజయాలు సాధించినందున, పేదరికం తగ్గింది. మనదేశంలో గృహ రుణభారం కొన్ని వర్ధమాన దేశాలతో పోల్చితే తగ్గుముఖం పట్టిందని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వివరించింది. ఇతర వర్ధమాన దేశాల్లో గృహ రుణ భారం 49.1% కాగా, మనదేశంలో ఇది 42 శాతమే. గతంలో కొద్ది మందిపై సగటున అధిక రుణభారం కనిపించేది. ఇప్పుడు సగటున తక్కువ రుణభారం ఉండగా, అప్పులు తీసుకునే వారి సంఖ్య పెరిగింది. రుణాల నాణ్యతా మెరుగుపడింది.




# కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఏఐ ఫీచర్లతో వివో నుంచి టీ4 అల్ట్రా

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో తన లేటెస్ట్ స్మార్ట్‌ఫోన్ టీ4 అల్ట్రాను దేశీయ మార్కెట్లోకి లాంచ్ చేసింది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, వెనకవైపు ట్రిపుల్ కెమెరా సెటప్, 1.5%ఖ% క్వాడ్ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లేతో ఈ ఫోన్ వస్తోంది. గూగుల్ సర్కిల్ టు సెర్చ్‌తో, పలు ఏఐ టూల్స్ ఇందులో ఉన్నాయి. మరి దీని ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూసేద్దాం.

వివో టీ4 అల్ట్రా ఫీచర్లు

ఈ ఫోన్ 6.67. అంగుళాల 1.5%ఖ% క్వాడ్ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. ఇది 120%ఎఓ% రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. హెచ్‌డీఆర్10ం స్క్రీన్ సపోర్ట్‌తో పాటు ఎస్‌జీఎస్ లో బ్లూ లైట్ సర్టిఫికేషన్‌తో ఈ ఫోన్ వస్తోంది. మీడియాటెక్ డైమెన్‌సిటీ 9300ం ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15తో కూడిన ఫన్‌టచ్‌ఓఎస్ 15తో పనిచేస్తుంది.


ఇక కెమెరా విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్921 ప్రధాన కెమెరా ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా, 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్882 పెరీస్కోప్ లెన్స్ ఇచ్చారు. ముందువైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తోంది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90%ఔ% ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం ఉంది. గూగుల్ సర్కిల్ టు సెర్చ్, ఏఐ నోట్ అసిస్ట్, ఏఐ ఎరేజ్, ఏఐ ట్రాన్స్‌స్క్రిప్ట్, ఏఐ కాల్ ట్రాన్సిషన్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

టీ4 అల్ట్రా ధర ఎంత?

వివో టీ4 అల్ట్రా మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.37,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.39,999, 12జీబీం512జీబీ వేరియంట్ ధర రూ.41,999గా కంపెనీ పేర్కొంది. మెటోర్ గ్రే, ఫొనిక్స్ గోల్డ్ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్, ఎంపిక చేసిన ఆఫ్‌లైన్ స్టోర్ల నుంచి జూన్ 18 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. మూడేళ్ల పాటు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, 4 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు రానున్నాయి.

# ఫ్లాట్‌గా ట్రేడవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9:28 గంటల సమయంలో సెన్సెక్స్ ( 74 పాయింట్ల లాభంతో 82,446 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 27 పాయింట్ల లాభంతో 25,131 వద్ద ఉన్నాయి.



సెన్సెక్స్ 30 సూచీలో.. ఎంఅండ్‌ఎం, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కోటక్‌మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా, టీసీఎస్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఐటీసీ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 85.48 వద్ద ప్రారంభమైంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.75 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,359 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

అమెరికా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 0.63 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.55 శాతం, డోజోన్స్ 0.25 శాతం లాభపడింది. ఆసియా మార్కెట్లు నేడు అదే బాటలో పయనిస్తున్నాయి. జపాన్ నిక్కీ 0.45 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ 0.28 శాతం, హాంగ్‌సెంగ్ 0.87 శాతం, షాంఘై 0.47 శాతం లాభంతో కదలాడుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు (%ఖీ××ం%) వరుసగా మూడో రోజు కొనుగోలు దారులుగా నిలిచారు. మంగళవారం నికరంగా రూ.2,302 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు (%ఐ××ం%) నికరంగా రూ.1,113 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# ఐఫోన్లకు లిక్విడ్ గ్లాస్

క్యూపర్టినో (అమెరికా): టెక్ దిగ్గజం యాపిల్, తమ ఉత్పత్తుల్లో తీసుకొస్తున్న సాఫ్ట్‌వేర్ మార్పులను ప్రపంచవ్యాప్త డెవలపర్ల సమావేశం (లో వెల్లడించింది. ఐఫోన్‌లు, మ్యాక్, వాచీల కోసం సరికొత్త లిక్విడ్ గ్లాస్ అనే విజువల్ డిజైన్‌ను యాపిల్ ఆవిష్కరించింది. సంస్థ ఉత్పత్తులు అన్నీ ఒకే విధంగా ఉండేందుకు, కంపెనీ ఒకేసారి ఈ డిజైన్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. దీంతో ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్, మ్యాక్ ఓఎస్, వాచీ ఓఎస్‌ల్లో ఒకేసారి ఈ మార్పు రానుంది. ఇంతకు ముందు ఐఓఎస్7 సమయంలో డిజైన్‌లో మార్పులను యాపిల్ తీసుకొచ్చింది.

రాబోతోంది ఐఓఎస్ 26: ఇప్పటివరకు ఐఫోన్లలో ఆపరేటింగ్ సిస్టమ్ ఐఓఎస్ 18 ఉంది. ఈ సమావేశాల్లో ఐఓఎస్ 19ను యాపిల్ పరిచయం చేస్తుందని భావించగా.. ఐఓఎస్ 26ను కంపెనీ ప్రకటించింది. ఐఫోన్ 11, ఆ తర్వాతి మోడళ్లకు ఐఓఎస్ 26 అప్‌డేట్‌ను కంపెనీ ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఐఫోన్ కొత్త మోడళ్లతో పాటు, ఈ అప్‌గ్రేడ్ సాఫ్ట్‌వేర్‌నూ కంపెనీ విడుదల చేయొచ్చు.

ఎక్స్‌కోడ్‌కు చాట్‌జీపీటీ అనుసంధానం: ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల నుంచి వేలమంది డెవలపర్లు పాల్గొన్న ఈ సదస్సులో.. కృత్రిమ మేధ (ఏఐ)పైనే ఎక్కువగా దృష్టిపెట్టినట్లు యాపిల్ సంకేతాలు ఇచ్చింది. యాపిల్ ప్రధాన యాప్ బిల్డింగ్ టూల్ ఎక్స్‌కోడ్‌కు, చాట్ జీపీటీని అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించింది. తాజా ఎక్స్‌కోడ్ 26 వెర్షన్‌ను యాపిల్ తీసుకొచ్చింది.

# 10ని.ల్లో ఆహార డెలివరీలోకి బిగ్‌బాస్కెట్


దిల్లీ: '10 నిమిషాల్లో ఆహార డెలివరీ' సేవలను దేశవ్యాప్తంగా ప్రారంభించడానికి టాటా గ్రూప్ సంస్థ బిగ్‌బాస్కెట్ సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరికి ఈ సేవలు ప్రారంభించాలని సంస్థ భావిస్తోంది. తద్వారా స్విగ్గీ 'స్నాక్', బ్లింకిట్ బిస్ట్రో, జెప్టో కేఫ్ వంటి సంస్థలతో బిగ్‌బాస్కెట్ పోటీపడనుంది. ప్రస్తుతం ఈ సంస్థలు 15 నిమిషాల్లోపే కాఫీ, రెడీ టూ ఈట్ స్నాక్స్‌ను డెలివరీ చేస్తున్నాయి. జొమాటో, స్విగ్గీ వంటి ఆహార డెలివరీ సంస్థల వినియోగదారులతో పాటు, కొత్త వారికీ ఈ తరహా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బిగ్‌బాస్కెట్ సహవ్యవస్థాపకుడు విపుల్ పరేఖ్ తెలిపారు. ఈ సేవల కోసం డార్క్ స్టోర్లు (నగరాల్లో చిన్న గోదాముల)ను వినియోగించుకోవాలని చూస్తున్నామన్నారు.



ఆన్‌లైన్‌లో ఆర్డర్ తీసుకుని, నిత్యావసరాలను అందించే సేవలను బిగ్‌బాస్కెట్ 2011లో ప్రారంభించింది. నెలరోజుల క్రితం బెంగళూరులో ప్రయోగాత్మకంగా ఆహార డెలివరీ సేవలకు సంస్థ శ్రీకారం చుట్టింది. టాటా గ్రూప్‌నకు చెందిన కాఫీ సంస్థ స్టార్ బక్స్, ఇండియన్ హొటల్స్ ఆహార విభాగం క్యూమిన్ నుంచి మాత్రమే ప్రస్తుతం డెలివరీలు చేస్తోంది. వచ్చే 18-24 నెలల్లో ఐపీఓకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని పరేఖ్ వివరించారు.

# ఆస్ట్రేలియా మీడియాకు అంత 'కంగారూ' ఎందుకో?

భారత్ ఇంగ్లండ్ మధ్య అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. అలాగే నేడు (బుధవారం) లార్డ్స్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ( ఫైనల్ పోరు జరగనుంది. అయితే కొన్నిరోజుల క్రితం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు లార్డ్స్ మైదానంలో ప్రాక్టీస్ కోసం అనుమతి లభించలేదు. దీనికి గల కచ్చితమైన కారణం ఏంటో తెలియనప్పటికీ.. ఇంగ్లండ్ టూర్‌లో ఉన్న భారత జట్టు కూడా అదే మైదానంలో ముందునుంచే ప్రాక్టీస్ సెషన్‌లో ఉందని తెలుస్తోంది.



నిర్వాహకుల సమాచార లోపంతో కంగారూ జట్టుకు ఇబ్బంది తలెత్తితే.. ఆస్ట్రేలియన్ మీడియా మాత్రం టీమ్‌ఇండియాపై తమ అక్కసు వెల్లగక్కింది. తమ టీమ్‌కు లార్డ్స్‌లో ప్రవేశం లభించకపోవడానికి ముమ్మాటికీ భారతజట్టే కారణమంటూ నిరాధార ఆరోపణలు చేసింది. 'ఆస్ట్రేలియా జట్టు ఖర్చుతో టీమ్‌ఇండియా లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తోంది' అంటూ విద్వేషపూరిత కథనాలు ప్రచురించింది. అయితే, కంగారూ జట్టుకు మొదట అనుమతి లభించనప్పటికీ ఆదివారం నుంచే లార్డ్స్ మైదానంలో ఆసీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోగలిగారు.

'ఈ ఉదయం స్టేడియం ఉత్తమ వెర్షన్ ఇదే అని నేను భావిస్తున్నాను. చుట్టూ ఎవరూ లేరు. ఇది చాలా బాగుంది. ఈసారి నాగరికంగా సాగుతుందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ () సైతం వివక్షాపూరిత వ్యాఖ్యలు చేశాడు. అలాగే అతడు ఇంగ్లండ్ టీమ్‌ను టార్గెట్ చేస్తూ కూడా మాట్లాడాడు. 'గతంలో యాషెస్ సిరీస్ మధ్యలో పరిస్థితులు చాలా వేడెక్కాయి. వారిలో చాలామంది పాఠం నేర్చుకుని ఉంటారని నేను భావిస్తున్నాను. ఈసారి వారు చాలా మర్యాదగా ఉంటారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని కమ్మిన్స్ అన్నాడు. ః

# ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్.. రెండో స్థానంలో కొనసాగుతున్న స్మృతి మంధాన



: ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ స్మృతి మంధాన రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీ జోన్స్ తాజాగా ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డేలో ఆమె సంచలనాత్మక సెంచరీ సాధించారు. ఈ ప్రదర్శన తర్వాత, జోన్స్ మూడు స్థానాలు ఎగబాకి ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకున్నారు. అంతటితో ఆమె ఆగిపోలేదు. రెండో వన్డేలోనూ 98 బంతుల్లో 129 పరుగులు సాధించారు. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు.

738 పాయింట్లతో లారా వోల్వార్డ్ మొదటి స్థానంలో, 727 పాయింట్లతో స్మృతి మంధాన రెండో స్థానంలో, 719 పాయింట్లతో నటాలీ స్కైవర్-బ్రంట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్న జోన్స్ ర్యాంకింగ్‌లో మరింత దూసుకుపోయే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న భారత పర్యటనలో ఆమె.. ర్యాంకింగ్స్‌లో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది.


# ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్.. రెండో స్థానంలో కొనసాగుతున్న స్మృతి మంధాన


ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ స్మృతి మంధాన ( రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీ జోన్స్ తాజాగా ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డేలో ఆమె సంచలనాత్మక సెంచరీ సాధించారు. ఈ ప్రదర్శన తర్వాత, జోన్స్ మూడు స్థానాలు ఎగబాకి ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకున్నారు. అంతటితో ఆమె ఆగిపోలేదు. రెండో వన్డేలోనూ 98 బంతుల్లో 129 పరుగులు సాధించారు. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు.





738 పాయింట్లతో లారా వోల్వార్డ్ మొదటి స్థానంలో, 727 పాయింట్లతో స్మృతి మంధాన రెండో స్థానంలో, 719 పాయింట్లతో నటాలీ స్కైవర్-బ్రంట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్న జోన్స్ ర్యాంకింగ్‌లో మరింత దూసుకుపోయే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న భారత పర్యటనలో ఆమె.. ర్యాంకింగ్స్‌లో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది.


# సోషల్ మీడియాలో ఆర్సీబీ అతి చాటింపు వల్లే తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వం




బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)-ఐపీఎల్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన )పై కర్ణాటక హైకోర్టులో విచారణ జరిగింది. ఈసందర్భంగా ఆర్సీబీ జట్టు, బీసీసీఐపై కర్ణాటక ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. విక్టరీ పరేడ్‌కు వారు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని వెల్లడించింది. అంతేగాక, ఆ జట్టు సోషల్ మీడియాలో అతిగా చాటింపు వేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించింది.

తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసలేతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తమ అరెస్టును సవాల్ చేస్తూ వీరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ బుధవారం విచారణ జరపగా.. కర్ణాటక ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి వాదనలు వినిపించారు.

"విజయోత్సవ ర్యాలీ కోసం వారు ముందుగా ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. కేవలం ప్రభుత్వానికి సమాచారం మాత్రమే ఇచ్చారు. జూన్ 3న ఫైనల్ మ్యాచ్ జరగడానికి గంట ముందు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ఓ లేఖ పంపారు. అందులో పరేడ్‌కు అనుమతివ్వాలనే అభ్యర్థనేదీ లేదు. కేవలం ర్యాలీ నిర్వహిస్తున్నామని మాత్రమే చెప్పారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమే. ఇక, ఈ విక్టరీ పరేడ్ గురించి ఆర్సీబీ జట్టు అర్ధరాత్రి నుంచి సోషల్ మీడియాలో ప్రపంచం మొత్తానికి చాటింపు వేసింది. టికెట్లు, ప్రవేశం గురించి సమాచారం లేకుండా అభిమానులంతా పెద్దసంఖ్యలో రావాలని పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే దాదాపు 3.5 లక్షల నుంచి 4 లక్షల వరకు అభిమానులు స్టేడియం గేట్ల వద్దకు చేరుకున్నారు" అని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టులో వాదించారు.

"ఇది ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమం అని చాటిచెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, అది పూర్తిగా ఆర్సీబీ ప్రైవేటు ఈవెంట్. మైదానం వద్ద భద్రత, గేట్లు, టికెట్ల నిర్వహణ వంటి వాటి కోసం ఆర్సీబీ, బీసీసీఐ మధ్య అగ్రిమెంట్ ఉంది. అందువల్ల ఘటనపై బీసీసీఐకి బాధ్యత ఉంటుంది. ఇక, ఈవెంట్ సమయంలో ఏర్పాట్లు కూడా అరకొరగా ఉన్నాయి. బ్యారియర్లు, సైన్ బోర్డులు పెట్టలేదు" అని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ప్రస్తుతం దీనిపై న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది. ఈ తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై



పోర్ట్ ఆఫ్ స్పెయిన్: వెస్టిండీస్ స్టార్ ఆటగాడు నికోలస్ పూరన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించాడు. అతడు కారణాలు చెప్పలేదు కానీ.. బాగా ఆలోచించే నిర్ణయం తీసుకున్నానని అన్నాడు. పూరన్ టీ20 క్రికెట్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడు. అత్యధిక పరుగుల రికార్డు కూడా అతడిదే. పూరన్ 106 మ్యాచ్‌ల్లో 26.14 సగటు, 136.39 స్ట్రైక్‌రేట్‌తో 2275 పరుగులు సాధించాడు. ఈ హార్డ్‌హిట్టర్ 61 వన్డేల్లో 39.66 సగటుతో 1983 పరుగులు చేశాడు. "బాగా ఆలోచించాక అంతర్జాతీయ క్రికెట్ రిటైర్ కావాలని నిర్ణయించుకున్నా. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఎంతో ఆనందం, ఎన్నో మరిచిపోలేని జ్ఞాపకాలు, వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం.. ఇలా ఎన్నో ఇచ్చింది. ఇక ముందు కూడా ఇస్తుంది" అని సోషల్ మీడియా పోస్ట్‌లో పూరన్ పేర్కొన్నాడు. పూరన్ 2016లో టీ20 క్రికెట్లో అరంగేట్రం చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో వెస్టిండీస్ కెప్టెన్‌గా కూడా పనిచేసిన అతడు ఎప్పుడూ టెస్టు క్రికెట్ ఆడలేదు. ఐపీఎల్‌లో లఖ్‌నవూకు ఆడిన పూరన్.. ఇటీవల ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు జట్టు ఎంపికకు దూరంగా ఉన్నాడు. 2023 ప్రపంచకప్ క్వాలిఫయర్స్ నుంచి వెస్టిండీస్ నిష్క్రమించినప్పటి నుంచి పూరన్, వన్డేలు ఆడలేదు. "నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినా.. వెస్టిండీస్ క్రికెట్ పట్ల నాకున్న ప్రేమ ఎప్పుడూ తగ్గదు" అని పూరన్ చెప్పాడు.

# తొక్కిసలాట దురదృష్టకరం


దిల్లీ: ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోవడం పట్ల భారత జట్టు మాజీ చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ విచారం వ్యక్తంచేశాడు. ఈ ఘటన దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. "తొక్కిసలాట ఘటన మనస్తాపానికి గురిచేసింది. చాలా విచారకరం. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నా. క్రీడలంటే ఎంతో ఇష్టపడే నగరం బెంగళూరు. నేను అక్కడి నుంచే వచ్చా. బెంగళూరు ప్రజలు క్రికెట్ మాత్రమే కాదు ఫుట్‌బాల్, కబడ్డీతో సహా అన్ని క్రీడల్ని ఇష్టపడతారు. కాకపోతే బెంగళూరు జట్టును అనుసరించే అభిమానులు చాలా ఎక్కువగా ఉంటారు. ఏదేమైనా తొక్కిసలాట ఘటన దురదృష్టకరం" అని ద్రవిడ్ తెలిపాడు.



# శానిటైజర్‌ను అతిగా వాడుతున్నారా..?

# అయితే మీ మెదడు ప్రమాదంలో పడినట్లే..!

హ్యాండ్ శానిటైజర్‌దీని గురించి తెలియని వారు ఉండరు. కరోనా పుణ్యమా అని ఇప్పుడు అంతా దీన్నే ఎక్కువగా వాడుతున్నారు. ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా చేతులకు శానిటైజర్ రాసుకోవడం మాత్రం రోజూ కార్యకలాపాల్లో భాగంగా మారిపోయింది. దేన్ని పట్టుకున్నా వెంటనే జేబు లేదా పర్స్‌లో నుంచి శానిటైజర్ బాటిల్‌ను తీసుకుని వెంటనే చేతులపై రాసేసుకుంటున్నారు. అయితే, అనవసరంగా, అతిగా శానిటైజర్



వాడటంవల్ల చాలా దుష్ప్రభావాలు తలెత్తే అవకాశం లేకపోలేదు.

హ్యాండ్ శానిటైజర్ అతిగా వాడటం వల్ల మన బ్రెయిన్ దెబ్బతింటుందని ) తాజా అధ్యయనంలో తేలింది. ఒహియో కేస్ వెస్ట్రన్ రిజర్వ్ యూనివర్సిటీలోని మాలిక్యులర్ బయాలజీ డిపార్ట్‌మెంట్ చేసిన సర్వేలే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. హ్యాండ్ శానిటైజర్ వల్ల మెదడులోని కణాలు దెబ్బతింటాయని ఈ అధ్యయనంలో తేలింది. మనుషుల మెదడులో ఒలిగోడెండ్రోసైట్స్ అనే కణాలు ఉంటాయి. ఈ కణాలు మెదడులోని నరాల చుట్టూ వ్యాపించి ఉంటాయి. మెదడు వేగంగా, చురుగ్గా పనిచేసేందుకు ఈ కణాలు సహాయపడతాయి. ముఖ్యంగా మన బుర్రకు వేగంగా సంకేతాలు పంపించడంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. అయితే, ప్రస్తుతం మనం వాడే శానిటైజర్లలో ఉన్న కొన్ని రసాయనాల కారణంగా ఈ కణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం చెబుతోంది.

మనం వాడే శానిటైజర్ కారణంగా అందులోని రసాయనాలు ముక్కు (వాసన), చేతులు, చర్మం ద్వారా శరీరంలోకి వెళతాయి. అలా వెళ్లిన శానిటైజర్‌లోని రసాయనాలు.. మెదడులోని నరాల చుట్టూ వ్యాపించి ఉన్న ఒలిగోడెండ్రోసైట్స్ కణాలను దెబ్బతీస్తాయని.. దీని వల్ల క్రమంగా మెదడు చురుగ్గా పనిచేయడం మానేస్తుందని అధ్యయనంలో వెల్లడైంది. ఒక్క హ్యాండ్ శానిటైజరే కాదు.. సబ్బులు,ఇంటినీ, టాయ్‌లెట్లను శుభ్రపరచటానికి ఉపయోగించే రసాయనాలను అతిగా వాడటం వల్ల సమస్యలు వచ్చి పడతాయట.

కేవలం మెదడుకే కాదు.. శానిటైజర్ అతిగా వాడటం మన ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శానిటైజర్ తరచుగా వాడినప్పుడు.. చర్మం కందిపోయి దద్దుర్లు వచ్చే అవకాశాలు ఎక్కువ. ఇందులోని ఆల్కహాల్‌తో పాటు ఉండే అనేక రసాయనాలు చర్మపు సహజ నూనెలను హరిస్తాయి. దాంతో చర్మంలోని సహజమైన తేమ తగ్గిపోయి పగుళ్లు ఏర్పడతాయి. ఈ పగుళ్ల ద్వారా బ్యాక్టీరియా చాలా తేలిగ్గా చర్మంలోకి చేరుతుంది.

శానిటైజర్లోని ఆల్కహాల్‌లో ఉండే ఐసోప్రొపనాలియన్ వంటివి చేతుల్లోని కణాలకు హాని కలిగిస్తాయి. దాంతో చర్మం పొడిబారుతుంది. ఇలా జరిగినప్పుడు డెర్మటైసిస్ ఇన్ఫెక్షన్‌లు వచ్చే అకవాశాలు ఎక్కువ. అంతేకాదు శానిటైజర్లలో ఉపయోగించే రసాయనాల పరిమళాలు కొందరికి అలర్జీ కలిగేలా చేస్తాయి. అంతేకాదు దీని వాడకం వల్ల హార్మోన్ల అసమతుల్యతకూ కారణమవుతుంది. అందులో ఉండే ట్రైక్లోసామ్ అనే రసాయనం యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తుంది. అంతేకాకుండా ఈ బ్యాక్టీరియాకు యాంటీబయాటిక్‌లను తట్టుకునే సామర్థ్యమూ పెరుగుతుంది. దీంతో తేలికగా ఇన్ఫెక్షన్‌కు గురయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఎ ఈ ఆహారపదార్ధాలతో అజీర్తి, మలబద్ధకం, కడుపు ఉబ్బరానికి చెక్

ఆధునిక జీవనశైలితో మనలో చాలా మంది మలబద్ధకం, అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ప్రేవుల ఆరోగ్యం పదిలంగా కాపాడుకుంటే ఈ సమస్యలను



అధిగమించవచ్చు. దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లతో ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డైటీషియన్ మన్‌ప్రీత్ కల్రా సులభమైన మార్గాలను సూచిస్తున్నారు.

రాత్రివేళ నాలుగైదు కిస్‌మిస్‌లను నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటిని తీసుకుంటే అందులో ఉండే ఫైబర్, సహజమైన చక్కెరలు జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తాయని ప్రేవుల కదలికలను ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ నిర్ణీత సమయంలో భోజనం ముగించేలా చూసుకోవాలి. ప్రతి రోజూ ఒకే సమయంలో బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ తీసుకోవడం ద్వారా ప్రేవుల ఆరోగ్యం మెరుగవుతుంది.

శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడంతో పాటు ఫైబర్ తగినంతగా అందేలా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గ్లాస్‌లో ఒక టీస్పూన్ చియా సీడ్స్‌తో కూడిన వాటర్‌ను తీసుకోవడం మేలు. చియా గింజల్లో అధిక ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇంకా అవిసె గింజలు, పండ్లు, కూరగాయలు, తగినంత నీరు, ప్రొ బయాటిక్ ఫుడ్స్, రాత్రి వేళ నెయ్యి, పాలుతో పాటు పడుకునే ముందు అంజీరా పండ్లు తీసుకుంటే ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం నివారించవచ్చు.

# ఒకేసారి లీటరు కొబ్బరి నీళ్లు తాగొచ్చా?

ఎండాకాలం దాహం కోసమో, ఆరోగ్యానికి మంచిదనో కొబ్బరి నీళ్లు తాగుతుంటాం. అయితే ఇటీవల బోండాలతోపాటు బాటిళ్లలోనూ కొబ్బరి నీళ్లను అమ్ముతున్నారు. ఇలా ఒకేసారి లీటరు కొబ్బరి నీళ్లు తాగొచ్చా? దీనివల్ల కిడ్నీల మీద ఏమైనా భారం పడుతుందా! అసలు ఒక రోజులో, లేదా వారంలో ఎన్ని కొబ్బరి నీళ్లు తాగొచ్చు తెలియజేయండి?

శరీరంలో ద్రవాల స్థాయిని నియంత్రణలో ఉంచేందుకు, ఎలక్ట్రోలైట్లను సమతౌల్యం చేసేందుకు కొబ్బరి నీళ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. సోడియం, పొటాషియం, మాంగనీసులాంటివి ఇందులో ఎక్కువగా ఉంటాయి. వడదెబ్బకు, డయేరియాకు కొబ్బరినీళ్లు మంచి మందు. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి గుండె జబ్బులు, బీపీ ఉన్నవాళ్లకు మంచిది. ఇందులో ఉండే మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్లు చర్మానికి, జుట్టుకి మేలు చేస్తాయి. జీర్ణశక్తికి కూడా ఉపయోగపడతాయి.

పొటాషియం శరీరంలోని విషతుల్యాలను బయటికి నెట్టేసేందుకు ఉపయోగపడుతుంది. కాబట్టి కిడ్నీలకు కూడా మంచివి. అంతేకాదు కొబ్బరినీళ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు, మినరళ్లు పోను 95 శాతం మంచి నీళ్లే ఉంటాయి. 20-40 ఏండ్ల మధ్య వయసున్న వాళ్లు రోజుకు లీటరు కొబ్బరినీళు తాగొచ్చు. యాభై ఏండ్లు పైబడిన వాళ్లు ఏ ఇతర ఆరోగ్య సమస్యలు లేకపోతే చక్కగా వీటిని తాగొచ్చు. అయితే డయాబెటిస్ ఉన్న వాళు



మాత్రం రక్తంలోని గ్లూకోజ్ స్థాయులను బట్టి తీసుకోవాలి. కాబట్టి, న్యూట్రీషనిస్టులను సంప్రదించి దానికి తగ్గట్టు తీసుకోవడం మంచిది.

# పొగ.. వదల్లేకపోతున్నారు! ‘



‘మధ్యలో వచ్చింది మధ్యలోనే పోతుంది’ అని పెద్దల మాట. అలా మధ్యలో వచ్చేది దురలవాటైతే.. వీలైనంత త్వరగా పోవడం మంచిది. కానీ, ఈ తరం మగువలు మధ్యలో వచ్చిన కొన్ని అలవాట్లను అంత త్వరగా వదల్లేకపోతున్నారట. ముఖ్యంగా వ్యసనాల్లో పడితే.. పీకల్లోతుదాకా మునిగిపోతున్నారట. ఆ దురలవాట్ల బారినుంచి పురుషులు బయటపడినంత సులువుగా అతివలు తప్పించుకోలేక పోతున్నారని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది.

మోడ్రన్ కల్చర్‌లో పురుషులతో సమానంగా పొగ తాగుతున్న మహిళలు ధూమపానాన్ని మానేయడానికి డక్కామొక్కీలు పడుతున్నారని కెంటకీ యూనివర్సిటీ (యూఎస్) అధ్యయనంలో తేలింది. మగవాళ్లతో పోలిస్తే స్మోకింగ్ మానేయడం వాళ్లకు కష్టంగా ఉందని ఆ అధ్యయన సారాంశం.

నికోటిన్‌కు అడిక్ట్ కావడానికి మహిళల్లోని సెక్స్ హార్మోన్ ఈస్ట్రోజన్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడైంది. ఏదైనా కావాలనుకునే ఆశను వ్యక్తీకరించే మెదడులోని ఒల్ఫాక్టోమెడిన్ ప్రొటీన్ కూడా ఈ వ్యసనానికి కారణమని అధ్యయనంలో తేలింది. కాబట్టి, ఆధునిక మగువలూ.. కొత్త పోకడలకు పోయే ముందు కీడెంచి మేలెంచడం మంచిది!!

# పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం

%ఎముశ్రీష్ట ుఆజూం% ఎ పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉండే ఆహార పదార్దాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆవ్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.



పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్‌ఎండీ తెలిపింది.

ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

# ముందే తినేయాలి!

రోజూ వీలైనంత త్వరగా భోజనంచేస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గుతుందట. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం పరిశోధకులు 1,03,389 మంది నుంచి ఆహార విధానాలు, గుండె రక్తనాళాల జబ్బులకు సంబంధించిన సమాచారం సేకరించారు. వీరిలో 79 శాతం మంది మహిళలే. పరిశోధనలో పాల్గొన్నవాళ్ల సగటు వయసు 42 ఏండ్లు..

వయసు, లింగం, కుటుంబ పరిస్థితి మొదలైన సామాజిక పరిస్థితులు, ఆహారంలో పోషకాల నాణ్యత, జీవనశైలి, నిద్రా చక్రాన్ని పరిశోధకులు పరిగణనలోకి తీసుకున్నారు. పొద్దున్నే టిఫిన్ చేయకుండా భోజనం చేసేవారిలో ఒక్కో గంట ఆలస్యానికి గుండె రక్తనాళాల వ్యాధుల తీవ్రత 6 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుక్కొన్నారు. అంటే పొద్దునే 9 గంటలకు తినే వ్యక్తికి 8 గంటలకే తిన్న వ్యక్తితో పోలిస్తే గుండె రక్తనాళాల జబ్బుల ముప్పు 6 శాతం ఎక్కువగా ఉంటుందన్నమాట. 9 తర్వాత ఒక్కో గంట గడుస్తుంటే ఈ ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది. అయితే, ముందురోజు రాత్రి చివరి భోజనానికి, తర్వాతి రోజు ఉదయం భోజనానికి మధ్య విరామం ఎక్కువగా ఉంటే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తక్కువట. అలా ఈ పరిశోధన రోజూ పొద్దున, సాయంత్రం భోజనాలు వీలైనంత త్వరగా ముగించేయాలని వెల్లడిస్తున్నది.



గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్ అధ్యయనం ప్రకారం ప్రపంచ ప్రజల్లో మరణాలకు కారణమయ్యే వ్యాధుల్లో గుండె రక్తనాళాల సమస్యలే ముందువరుసలో ఉన్నాయి. 2019లో గుండె సమస్యలతో 18.6 మిలియన్ల మంది మరణించారు. వీటిలో 7.9 శాతం మరణాలకు ఆహారపు అలవాట్లే ప్రధాన కారణంగా నిలిచాయి. అంటే%శా% “ఈ తరహా వ్యాధుల పుట్టుక, అభివృద్ధిలో ఆహారం కీలకపాత్ర పోషిస్తున్నదని తెలుస్తుంది. పశ్చిమ దేశాల సమాజాల ఆధునిక జీవనశైలి రాత్రి భోజనం మరీ ఆలస్యంగా చేయడం, పొద్దునే టిఫిన్ తీసుకోకపోవడం మొదలైన ఆహారపు అలవాట్లకు దారితీసింది. అయితే, ఉదయం, రాత్రి భోజనాలు వీలైనంత తొందరగా ముగించుకునే అలవాట్లను స్వీకరిస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గించుకోవచ్చు” అని పరిశోధకులు పేర్కొన్నారు.

# స్నానం తర్వాత బ్రషింగా?.. అయితే మీకు ఈ ముప్పు పొంచిఉన్నట్టే!

ఒక్కోసారి హడావుడిగా, ఏదో ఆలోచనలో ఉండి బ్రష్ చేసుకోలేదనే విషయం మరిచిపోయి స్నానం చేసేస్తుంటాం. తర్వాత గుర్తొచ్చి అప్పుడు బ్రష్ చేసుకుంటాం. ఇది ఎప్పుడో పొరపాటున ఒకసారి జరిగితే పర్వాలేదు. కానీ, అదే అలవాటుగా మారితే మాత్రం చర్మానికి నష్టమేనని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మనం పళ్లు తోముకున్నప్పుడు బ్యాక్టీరియా నోటి నుంచి చర్మం మీదకు చేరే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది.

అందువల్ల నోటి చుట్టూ, గడ్డం చుట్టూ ఇరిటేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. తర్వాత అది నెమ్మదిగా మొటిమలకు కారణమవుతుంది. బ్రష్ చేసే సమయంలో చర్మం మీదికి బదిలీ అయిన బ్యాక్టీరియా వల్ల చర్మం మీద పగుళు కూడా ఏర్పడవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందుకే స్నానానికి ముందే బ్రష్ చేసుకోవడం సురక్షితం. ఒకవేళ స్నానం తర్వాత బ్రష్ చేయాల్సి వస్తే ముఖాన్ని మరోసారి సబ్బుతో లేదా ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.



# కనువిప్పు కలిగించే చిత్రమిది..

## ఆమిర్ సినిమాకు రివ్యూ ఇచ్చిన సుధామూర్తి





ఆమిర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' సినిమా చూసి భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు రాజ్యసభ ఎంపీ సుధామూర్తి ఆమిర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖుల కోసం ప్రత్యేక ప్రీమియర్‌ను ప్రదర్శించారు. దీనికి సుధామూర్తి కూడా హాజరై సినిమాను వీక్షించారు. అనంతరం రివ్యూ చెప్పారు. గొప్ప సందేశాత్మక చిత్రమని ప్రశంసించారు.

"సితారే జమీన్ పర్' () కనువిప్పు చిత్రం. ఎందుకంటే మానసిక సవాళ్లు ఎదుర్కొనే పిల్లలను చాలామంది అర్థం చేసుకోరు. వారిని ఎలా అర్థం చేసుకోవాలి. ఎలా మద్దతు ఇవ్వాలనే విషయాన్ని ఇందులో గొప్పగా చిత్రీకరించారు. అలాంటి పిల్లల మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. సున్నితమైన మనస్తత్వం కలిగిఉంటారు. ఎప్పుడూ ఆనందంగా నవ్వుతూనే ఉంటారు. ఎదుటివారు ఏదైనా సాధించి సంతోషిస్తే.. వారు కూడా ఆనందిస్తారు. ఇలాంటి వారి నుంచి మనం గొప్ప పాఠాలు నేర్చుకోవచ్చు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదు. అలాంటి పిల్లలను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిది" అని తన రివ్యూలో చెప్పారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి.

2018లో విడుదలైన స్పానిష్ చిత్రం 'ఛాంపియన్స్'ను ఆధారంగా చేసుకొని ఈ సినిమా రూపొందిస్తున్నారు. దివ్యనిధి శర్మ కథ అందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. జెనీలియా కీలక పాత్రలో నటిస్తున్నారు. బాస్కెట్‌బాల్ కోచ్ అయిన గుల్షన్ (ఆమిర్‌ఖాన్) మానసికంగా సవాళు ఎదుర్కొంటున్న కొంతమందిని ప్లేయర్స్‌గా తీర్చిదిద్దాల్సి వస్తుంది? మరి గుల్షన్ వాళ్లకు ఎలా శిక్షణ ఇచ్చాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి? అన్నది చిత్ర కథ. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.



# 'కుబేర' నా బాల్యాన్ని గుర్తు చేసింది: ధనుష్

'కుబేర' ( ఎంతో ప్రత్యేకమైన చిత్రమన్నారు కథానాయకుడు ధనుష్. ఈ సినిమా తనకు తన బాల్యాన్ని గుర్తు చేసిందని చెప్పారు. ఆయన.. నాగార్జున ( కలిసి నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు నిర్మించారు. రష్మిక ( కథానాయిక. ఈ సినిమా ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్రంలోని "పీ పీ డుమ్ డుమ్'' అనే గీతాన్ని ముంబయిలో మంగళవారం విడుదల చేశారు.

ఈ సందర్భంగా హీరో ధనుష్ ( మాట్లాడుతూ.. "ఇది నా మనసుకు చాలా దగ్గరైన చిత్రం. నాగార్జునతో కలిసి పని చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇందులో నేను యాచకుడిగా నటించా. 'ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశాన'ని నేనైతే చెప్పను (నవ్వుతూ). శేఖర్ కమ్ముల చెప్పింది చేసుకుంటూ వెళ్లిపోయా. సవాళ్లతో కూడిన ఈ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదించా. ఈ చిత్రీకరణ నాకెన్నో జ్ఞాపకాల్ని అందించింది. ఈ సినిమా కోసం నేను.. రష్మిక ఓ డంప్‌యార్డ్‌లో దాదాపు 7గంటల పాటు చిత్రీకరణలో పాల్గొన్నాం. అక్కడ ఉన్నంత సేపూ తను బాగానే ఉంది. 'నాకేం వాసన రావట్లేద'ని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ)". అన్నారు. "ఈ చిత్రంలో నా పాత్ర అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. నా గత సినిమాల్లోని శ్రీవల్లి, ఏసుబాయి పాత్రల్లాగే దీంట్లో చేసిన పాత్ర కూడా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది" అంది రష్మిక.

హీరో నాగార్జున మాట్లాడుతూ.. "ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఏదైనా విభిన్నంగా చేయాలని అనుకున్నప్పుడు శేఖర్ ఈ కథతో నా దగ్గరకు వచ్చారు. ఆయనతో గత 15ఏళ్లుగా కలిసి పని చేయాలని అనుకుంటున్నా. అందుకే తను ఈ చిత్రం గురించి చెప్పగానే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పేశా. ధనుష్ అద్భుతమైన నటుడు. ప్రతి చిత్రానికీ వైవిధ్యత చూపిస్తుంటారు. దీంట్లోనూ అద్భుతంగా నటించారు. ఈ సినిమాని తప్పకుండా అందరూ చూసి ఆస్వాదించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ సర్బ్, దిలీప్ తాహిల్ తదితరులు పాల్గొన్నారు.

# విజువల్ వండర్‌గా 'హరిహర వీరమల్లు'.. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'హరి హర వీరమల్లు' ). క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ.. చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. దీని వీఎఫ్ఎక్స్ పనులు కూడా పూర్తయినట్లు వెల్లడించింది.



విజువల్ వండర్‌గా ఈ సినిమా రానుందని దీని వీఎఫ్ఎక్స్ వర్క్ చేసిన సంస్థ వెల్లడించింది. పనులు పూర్తయినట్లు తెలుపుతూ ఫొటో షేర్ చేసింది. టీమ్‌లోని వారంతా అంకితభావంతో రెండున్నర ఏళ్లకు పైగా దీనికోసం వర్క్ చేసినట్లు తెలిపింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ ప్రేక్షకుడు సినిమాటిక్ అనుభూతిని పొందుతారని.. దర్శకుడు ఎంతో అద్భుతంగా దీన్ని రూపొందించారని సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకూ ఎప్పుడూ చూడని వీఎఫ్ఎక్స్‌ను చూసి ఆనందించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కూడా పూర్తయింది. ఇప్పుడు వీఎఫ్ఎక్స్ పనులు కూడా పూర్తికావడంతో ఫైనల్ రిలీజ్ డేట్‌పై త్వరలోనే ప్రకటన రావచ్చని అభిమానులు భావిస్తున్నారు.

ఈ సినిమాని క్రిష్ కొంతభాగం తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రొడ్యూసర్ రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలిభాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

# నాలుగు హత్యలు.. లెక్కలేనన్ని అబద్ధాలు

ఈ ప్రపంచంలో తప్పు చేయని వాళు అంటూ ఎవరూ ఉండరు. కానీ దాన్ని ఒప్పుకునే ధైర్యం అందరికీ ఉండదు. పైగా దాన్ని కప్పిపుచ్చుకోవడానికి వంద అబద్ధాలు చెప్పేవాళ్లే ఎక్కువ నేటి సమాజంలో. ఇలాంటివే అప్పటి వరకూ ప్రశాంతంగా ఉన్న జీవితాల్ని చిన్నాభిన్నం చేస్తుంటాయి. ఒక తప్పు చేసి దాన్నుంచి బయటపడాలనే కంగారులో వరుస తప్పులు చేస్తుంటారు. ఇలాగే ఒక చిన్న తప్పు చేసి ప్రపంచం ముందు దోషిగా నిలబడ్డాడు ఓ యువకుడు. మరి అతని కథేంటి? తను నిర్దోషి అని ఎలా నిరూపించుకున్నాడు? అనేదే 'బ్లాక్ వైట్ అండ్ గ్రే: లవ్ కిల్స్' సిరీస్



ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన యువకుడి (మయూర్ మోర్) చుట్టూ ఈ సిరీస్ కథ తిరుగుతుంది. ఒక రాజకీయ నాయకుడి దగ్గర అతని తండ్రి డ్రైవర్‌గా పనిచేస్తాడు. ఈ నేపథ్యంలోనే ఆ యువకుడికి.. రాజకీయ నాయకుడి కూతురు సోను (పాలక్ జైస్వాల్)తో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారుతుంది. ఓ రోజు రాత్రి వీరిద్దరు కారులో హోటల్‌కి వెళ్తారు. ఆ హోటల్‌పై పోలీసులు రైడ్ చేస్తారు. మరి ఆ తర్వాత ఏమైంది? 'సోను' లవర్.. తన ప్రియురాలితో పాటు ఓ పోలీసు అధికారిని, క్యాబ్ డ్రైవర్‌ను.. పశువుల కాపరిని చంపేసినట్లుగా వచ్చిన వార్తల్లో నిజమెంత? ఆ యువకుడు నిజంగానే తన ప్రియురాలు సోనుతో పాటు మరో ముగ్గురిని చంపాడా? అనే ఆసక్తికర ప్రశ్నలకు సమాధానమే ఈ సిరీస్.

పుష్కర్ సునీల్ దర్శకత్వం వహించారు. కొన్ని కథలు ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెడితే.. మరికొన్ని పాత్రలు పరుగెత్తిస్తాయి. అలాంటి కోవకు చెందిందే ఈ సిరీస్. దర్శకుడు ఈ క్రైమ్ డ్రామాను డాక్యుమెంటరీ తరహాలో ప్రత్యేకంగా తీర్చిదిద్దడం విశేషం. ఈ కథలో హత్యారోపణలు ఎదుర్కొనే యువకుడి పాత్రలో కనిపించాడు మయూర్. నిజంగా అతనే ఈ హత్యలు చేశాడేమో అనే అనుమానం సిరీస్ చూసిన ప్రతి ప్రేక్షకుడికి కలుగుతుంది. ప్రపంచం దృష్టిలో నిందితుడిగా మారిన ఆ యువకుడి గురించిన నిజానిజాలను ఓ జర్నలిస్టు బయటికి తీసుకొచ్చిన విధానం మెప్పిస్తుంది. మరి 'నాలుగు హత్యలు.. లెక్కలేనన్ని అబద్ధాలు' అంటూ థ్రిల్లర్ ప్రియుల్ని ఆకట్టుకుంటోన్న ఈ సిరీస్‌పై మీరూ ఓ లుక్కేయ్యండి.

# 12 నిమిషాల్లో 'సారొస్తారా' సాంగ్.. ఇలాంటి పాటలేంటన్న వర్మ..

కొన్ని పాటలు విన్న వెంటనే భలే నచ్చేస్తాయి. మరికొన్ని సినిమా చూసిన తర్వాత ఆకట్టుకుంటాయి. ఇంకొన్ని ఎప్పుడు... ఎక్కడ.. విన్నా మనల్ని హమ్ చేసేలా చేస్తాయి. అలాంటి వాటిలో 'సారొస్తారా' సాంగ్ () ఒకటి. మహేశ్‌బాబు కథానాయకుడిగా పూరి జగన్నాథ్ ( దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'బిజినెస్‌మెన్' (. కాజల్ అగర్వాల్ కథానాయిక. తమన్ (%ష్ణుఎుఖఅ%) సంగీతం అందించిన ఇందులోని పాటలు యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'సారొస్తారా' ఎవర్‌గ్రీన్. ఈ పాటను కేవలం 12 నిమిషాల్లోనే తమన్, భాస్కర భట్ల కలిసి రెడీ చేశారంటే నమ్ముతారా? అవును మీరు చదివింది నిజమే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తమన్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.



"'బిజినెస్‌మెన్' షూటింగ్ కోసం అందరం గోవా వెళ్లాం. అప్పటికి 'దూకుడు' హిట్ అయి మంచి జోష్‌లో ఉన్నాం. నేను కంపోజ్ చేసిన కొన్ని పాటల్లో ఎక్కువగా యాటిట్యూడ్ పదాలను వాడాను. ఒకరోజు పూరి జగన్నాథ్‌గారి దగ్గరకు వెళ్లి, 'సర్.. మహేశ్‌బాబుకు అమ్మాయిల్లో ఫుల్ ఫాలోయింగ్ ఉంది. సినిమాలో ఒక్క మెలోడీ అయినా పెడితే బాగుంటుంది' అని అన్నాను. 'అవునా! ఎక్కడ కుదురుతుంది? ఫలానా సీన్‌లో అమ్మాయి నడుచుకుంటూ వస్తుంది కదా..! అక్కడ వచ్చేలా డిజైన్ చేసుకుందాం. నేను పది నిమిషాల్లో వస్తాను. నువ్వూ భాస్కరభట్ల వెళ్లి ఆ పాట సంగతి చూడండి' అన్నారు. ఇద్దరం కలిసి రూమ్‌కి వెళ్లి ట్యూన్ చేయడం మొదలు పెట్టాం. నేను 'తారత్తరత్తారే.. రత్తారత్తారత్తారే..' అంటూ ట్యూన్ వినిపించాను. భాస్కర భట్ల వెంటనే 'సారొస్తారా' అని పాటను రాసి ఇచ్చేశారు"

# 40 ఇయర్స్ ఇండస్ట్రీ.. శివన్నను అభినందించిన కమల్, చిరు

కన్నడ అగ్ర కథనాయకుడు శివరాజ్‌కుమార్ ఇండస్ట్రీకి వచ్చి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అగ్ర కథానాయకులు ఆయనను అభినందించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పోస్ట్‌లు పెట్టారు. చిరంజీవి, కమల్ హాసన్ , నాగార్జునతో పాటు ఇండస్ట్రీలోని నటీనటులు శివరాజ్‌కుమార్‌కు విషెస్ తెలిపారు. మరెన్నో సినిమాలతో అలరించాలని కోరుకున్నారు. ఈసందర్భంగా వీడియో విడుదల చేసిన కమల్‌హాసన్ కన్నడలో శివన్నను అభినందించారు.

"శివరాజ్ కుమార్ నాకు తమ్ముడు, కుమారుడితో సమానం. అతడి తండ్రికి నేను తమ్ముడు లేదా చిన్న కుమారుడితో సమానం. మీరు ఎలా చూసినా శివన్న నాకు కుటుంబసభ్యుడే. శివన్న 40 ఏళ్ల కెరీర్ ఇంత త్వరగా ఎలా గడిచిందో ఆశ్చర్యంగా ఉంది. ఆయన నాకు అభిమానిగా పరిచయమైన వ్యక్తి. ఈరోజు ఓ గొప్ప స్టార్‌గా ఎదిగారు. తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ.. సూపర్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది. శివన్నా నువ్వు ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలి. ఎన్నో సినిమాలు చేయాలి. మన మధ్య అనుబంధం ఇలానే కొనసాగాలి" అంటూ కమల్ హాసన్ కన్నడలో విషెస్ చెప్పారు.

అగ్ర కథనాయకుడు చిరంజీవి ( కూడా శివరాజ్ కుమార్‌తో తనకున్న అనుబంధాన్ని తెలుపుతూ అభినందించారు. " శివరాజ్ కుమార్ తండ్రి రాజ్‌కుమార్ నాకు తండ్రితో సమానం. ఆయన నాపై ఎంతో ప్రేమ చూపేవారు. శివన్న నటుడిగా సూపర్ స్టార్. అలాగే, వ్యక్తిత్వంలోను గొప్ప మనిషి. వారంతా నాకు కుటుంబసభ్యులే. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూనే తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆయన ఇండస్ట్రీకి వచ్చి 40 ఏళ్లు పూర్తి చేసుకున్నారంటే నమ్మలేకపోతున్నాను. మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

కన్నడ చిత్రం 'ఆనంద్'తో కెరీర్ ప్రారంభించిన శివరాజ్ కుమార్.. భిన్నమైన పాత్రలు చేస్తూ స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం తెలుగులో రామ్ చరణ్ హీరోగా రానున్న 'పెద్ది'లో కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆయన కెరీర్‌లో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇండస్ట్రీలోని వారంతా అభినందిస్తూ పెట్టిన పోస్ట్‌లు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy